Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

# సీఎం రేవంత్ రెడ్డి

## హైకమాండ్ ఆమోదం.. రేపే ప్రమాణం



- రేవంత్ పేరు ఖరారుపై ఖర్గే నివాసంలో కసరత్తు
- ఆయన సమర్థుడు, అతడే సీఎం.. తేల్చి చెప్పిన రాహుల్
- ఏఐసీసీ కార్యాలయంలో మీడియా ముందు అధిష్ఠానం నిర్ణయాన్ని ప్రకటించిన కేసీ వేణుగోపాల్
- 6 గ్యారెంటీల అమలుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడి
- ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భట్టి విక్రమార్క సమక్షంలోనే ప్రకటన
- మంత్రివర్గ కూర్పు కోసం ఢిల్లీకి చేరుకున్న రేవంత్‌రెడ్డి
- హైదరాబాద్‌లో ఎల్లా హెటల్ వద్ద కార్యకర్తల హల్‌చల్

యదార్థవాది, న్యూఢిల్లీ, 5 డిసెంబర్ : తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పేరును కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారు చేసింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన 48 గంటల్లోనే సీఎంగా రేవంత్‌రెడ్డి పేరును అధికారికంగా ప్రకటించింది. ముఖ్యమంత్రి పదవికి పోటీదారులుగా భావించిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భట్టి విక్రమార్కలను తన పక్కనే కూర్చోబెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మంగళవారం ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఈ ప్రకటన చేశారు. రేవంత్ ప్రమాణ స్వీకారం గురువారం ఉంటుందని వేణుగోపాల్ వెల్లడించారు. ఎంతో క్రియాశీలకంగా, ప్రభావవంతంగా వ్యవహరించే రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా పార్టీ నేతలతో కలిసి ఎన్నికలలో విస్తృతంగా ప్రచారం చేశారని ఆయన గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను నెరవేర్చేందుకు రేవంత్‌రెడ్డి కృషి చేస్తారని, సమర్థవం తమైన ప్రభుత్వం ఏర్పడుతుందని పేర్కొన్నారు. గురువారం ఉదయం 10.15కు హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు. మరోవైపు, మంత్రివర్గ కూర్పుపై అధిష్ఠానంతో చర్చించటానికి రేవంత్

మిగతా 2లో

# మిగ్‌జాం కల్లోలం

## బాపట్ల వద్ద తీరం దాటిన తుఫాన్.. తెలంగాణలో నేడు, రేపు వర్షాలు



- అశ్వారావుపేటలో 96.8 మి.మీ. వర్షపాతం
- పలు జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలర్ట్ జారీ
- పత్తి, మిర్చి, వరి తదితర పంటలకు నష్టం
- అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు సీఎస్ ఆదేశం
- ఖమ్మం జిల్లాలో నేడు విద్యాసంస్థలకు సెలవు
- జలదిగ్బంధం లోనే చెన్నై
- అమీర్‌ఖాన్‌ను రక్షించిన రెస్క్యూ టీం

యదార్థవాది, హైదరాబాద్,/చెన్నై, 5 డిసెంబర్ : మిగ్‌జాం తుఫాన్ మంగళవారం మధ్యాహ్నం బాపట్ల సమీపంలో తీరం దాటింది. ఇప్పటికే తమిళనాడులో జల విలయానికి కారణమైన తుఫాన్ ఏపీలోనూ బీభత్సం సృష్టించింది. వేలాది ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. అటు రాయలసీమ ప్రాంతంలోనూ, ఇటు తెలంగాణలోనూ మిగ్‌జాం తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు నమోదయ్యాయి. కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 96.8 మి.మీ వర్షం కురిసింది. నేడు, రేపు తెలంగాణలో వర్షాలు ఉంటాయని వాతావరణశాఖ

మిగతా 5లో

## కేవీఆర్ విజయ రహస్యం సొంత మ్యానిఫెస్టో

- రూ.150 కోట్లతో కామారెడ్డిని అభివృద్ధి చేస్తానని ప్రకటన
- సొంత నిధులతో ఆస్పత్రులు, స్కూళ్లు కడతానని హామీ
- అంతకుముందే నియోజకవర్గంలో ప్రజలతో మమేకం
- రైతులతో కలిసి ఉద్యమాలు, మహిళల కోసం పోరాటం
- అనేక గ్రామాల్లో ఆలయాల అభివృద్ధికి సొంత నిధులు
- కాటిపల్లి వెంకట రమణారెడ్డి విజయం వెనుక కఠోర శ్రమ
- ఆస్తులు అమ్మైనా మ్యానిఫెస్టోను అమలు చేస్తానన్న కేవీఆర్



యదార్థవాది, కామారెడ్డి, 5 డిసెంబర్ : కాటిపల్లి వెంకటరమణారెడ్డి(కేవీఆర్).. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలతో రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పేరిది. కామారెడ్డిలో కేసీఆర్, రేవంత్‌రెడ్డితో పోటీపడి ఎమ్మెల్యేగా గెలిచి ఆయన సృష్టించిన ప్రభంజనం అంతాఇంతా కాదు. వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఆయన అండతో జిల్లా పరిషత్ చైర్మన్‌గా కొనసాగిన కేవీఆర్ పలు వ్యాపారాల్లో

మిగతా 2లో

## గులాబీ సైనికుడికి కన్నీటి వీడ్కోలు

- కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుంది: కేటీఆర్
- భౌతికకాయంపై గులాబీ జెండా కప్పి నివాళి
- రాజవరంలో పాగాల అంత్యక్రియలు పూర్తి

యదార్థవాది, జనగామ, 5 డిసెంబర్



: గుండెపోటుతో హఠాన్మరణం చెందిన బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డికి కుటుంబ సభ్యులు, బంధువులు, గులాబీ శ్రేణులు

మిగతా 5లో

## సురక్షిత నగరం హైదరాబాద్

- దేశంలోనే మూడో స్థానంలో భాగ్యనగరం
- తొలి రెండు స్థానాల్లో కోల్‌కతా, పుణె
- జాతీయ నేర గణాంకాల సంస్థ నివేదిక



యదార్థవాది, న్యూఢిల్లీ, 5 డిసెంబర్ : తెలంగాణ రాజధాని హైదరాబాద్ సురక్షితమైన నగరంగా నిలిచింది. దేశంలోని ఇతర నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో చాలా తక్కువగా నేరాలు నమోదవుతున్నట్టు జాతీయ నేర గణాంకాల సంస్థ(ఎన్సీఆర్బీ) వెల్లడించింది. ఈ మేరకు తాజాగా విడుదల చేసిన సురక్షిత నగరాల జాబితాలో హైదరాబాద్ దేశంలోనే మూడో స్థానంలో నిలిచింది. ఈ లిస్టులో పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతా, మహారాష్ట్రలోని పుణె నగరాలు మొదటి, రెండు స్థానాల్లో నిలిచాయి. మహా నగరాల్లో ప్రతి లక్ష జనాభాకు జరుగుతున్న సగటు నేరాల సంఖ్య ఆధారంగా ఎన్సీఆర్బీ ఈ సురక్షిత నగరాల జాబితాను ప్రకటించింది. ఐపీసీ సెక్షన్లతో పాటు ప్రత్యేక, స్థానిక చట్టాల కింద నమోదైన నేరాలను ఇందులో పరిగణనలోకి తీసుకొన్నారు. ఈ గణాంకాల ప్రకారం 2022లో కోల్‌కతాలో ప్రతి లక్ష జనాభాకు సగటున 86.5 కేసులు నమోదయ్యాయి. పుణెలో 280.7,

మిగతా 3లో

## రాజీనామా రచ్చ

### దాదా x కోహ్లీ

తాను తొలిగించలేదన్న సౌరవ్ గంగూలీ

దాదాగిరీ అన్‌లిమిటెడ్ షో లో వ్యాఖ్య




యదార్థవాది, న్యూఢిల్లీ, 5 డిసెంబర్ : విరాట్ కోహ్లీ కెప్టెన్సీ నుంచి తప్పుకోవడంపై మళ్లీ వివాదం చెలరేగింది. జీ న్యూస్ ప్రత్యేక కార్యక్రమం 'దాదాగిరి అన్‌లిమిటెడ్' పదో సీజన్‌లో బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీతో జరిపిన చర్చలో కోహ్లీని తాను కెప్టెన్సీనుంచి తప్పించలేదని పేర్కొన్నాడు. ఈ విషయాన్ని పలుమార్లు స్పష్టీకరించినట్టు తెలిపాడు. 2021 టీ20 ప్రపంచకప్‌లో వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కోహ్లీ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడని చెప్పాడు. వాస్తవానికి తాను టీ20 కెప్టెన్‌గా కొనసాగాలని కోహ్లీని ప్రత్యేకంగా కోరానని, అయినా అందుకు సుముఖత వ్యక్తం చేయలేదన్నాడు. ఒకవేళ నిర్ణయం మార్చుకోకుంటే పరిమిత ఓవర్ల ఫార్మాట్ నుంచి కెప్టెన్సీ వదులుకుంటే అపుడు తెల్లబంతి క్రికెట్‌కు ఒకరు, ఎర్రబంతి క్రికెట్‌కు ఒకరు కెప్టెన్‌గా ఉంటారని వివరించానన్నాడు. ఆ సమయంలో మూడు ఫార్మాట్లలో సారథ్యం వహించేందుకు రోహిత్‌శర్మ

మిగతా 3లో

## తుఫాను బాధితులకు భోజనం పెట్టలేరా?

- తుఫానుపై ప్రభుత్వ సన్నద్ధతా లేదు....
- బాధితులకు సాయమూ లేదు
- బాధిత గ్రామాలలో పలువురితో నేరుగా ఫోన్‌లో మాట్లాడిన టీడీపీ అధినేత చంద్రబాబు
- కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా ఉండాలంటూ పార్టీ నేతలు, కార్యకర్తలకు సూచన



యదార్థవాది, అమరావతి, 5 డిసెంబర్ : తుఫాను బాధితు ప్రజలకు తక్షణ అవసరం అయిన ఆహారం, నీళ్లు, షెల్టర్ ఇవ్వడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తుఫానుపై ప్రభుత్వ సన్నద్ధతా లేదు....బాధితులకు సాయమూ లేదు అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. మిచౌంగ్ తుఫాను

మిగతా 6లో

## రేసులో ఉండటం తప్పుకాదు..

- హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటా
- కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



యదార్థవాది, న్యూ ఢిల్లీ, 5 డిసెంబర్ : హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.తన అభిప్రాయం కూడా కాంగ్రెస్ హైకమాండ్‌కు చెప్పానని అన్నారు. సీఎం అయ్యేందుకు నాకు అన్ని అర్హతలు ఉన్నాయని, మొదటి నుంచి తాను కాంగ్రెస్‌లోనే ఉన్నానని ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. సీఎం అభ్యర్థి ఎంపికపై హైకమాండ్ అన్ని ఆలోచనలు చేస్తుందని, నలుగురు.. ఐదుగురు రేసులో ఉండటం

మిగతా 4లో

## ఆపద కాలం... ఆపన్న హస్తం అందించండి

- తెలుగుదేశం శ్రేణులకు టిడిపి
- జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పిలుపు



యదార్థవాది, విజయవాడ, 5 డిసెంబర్ : తుఫాన్ నష్టం అపారంగా ఉందని, ఆపద సమయంలో ప్రజలకి తెలుగుదేశం శ్రేణులు అండగా నిలవాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పిలుపునిచ్చారు. మంగళవారం మీడియాకి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తుఫాన్ తీవ్రతపై వారం నుంచే కేంద్ర విపత్తు సంస్థలు హెచ్చరికలు జారీ చేసినా రాష్ట్ర ప్రభుత్వం కనీసం సమీక్షించకపోవడం దారుణం అన్నారు. తుఫాన్ పై అప్రమత్తం చేయడంలోనూ, సహాయకచర్యలు చేపట్టడంలోనూ ప్రభుత్వం విఫలం కావడంతో

మిగతా 6లో

అయినది ఒకటి అన్న చందంగా మారి ఎందుకు వచ్చానా అనుకునే పరిస్థితి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిది తండ్రి కాలం నుండి పదవి కోసం ఎన్న మార్లు పోటీ చేసి విసిగి వేసారి చివరి ప్రయత్నం గా పోటీ చేసి గెలుపొంది పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపించి శభాష్ అనిపించుకున్న మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు బొమ్మ వెంకటేశ్వర్ ఎంతోమంది అభిమాన గణాన్ని పెంపొందించుకొని పార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటూ అప్పటి ఇందుర్తి నియోజకవర్గ ప్రజలలో చిరస్థాయిగా నిలిచిన బొమ్మ వెంకటేశ్వరరావు తనయుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అదే దారిలో పయనించి కాంగ్రెస్ పార్టీని వెన్నుదన్నుగా నిలుపుకొని అంకితభావంతో పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ కార్యకర్తలు నాయకులు తో సహకరిస్తూ మార్కెట్ చైర్మన్ గా పదవిని చేజెక్కించుకొని పదవికి న్యాయం చేసిన ఘనత ఆయనది అలాంటి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి బంధువుల ,స్నేహితుల సలహాలేనో లేక కార్యకర్తల ప్రోత్సాలమేనో ఎమ్మెల్యే పదవిని ఆశించి భారతీయ జనతా పార్టీ లోనికి మకాం మార్చిన సంగతి తెలిసిందే.ఎన్నో ఒడిదుడుకులకు ఓర్చుకొని అతి కష్టం మీద భారతీయ జనతా పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం దక్కించుకున్న నిరాశనే మిగిల్చుకున్నారు మరిప్పుడు అధిష్టానం మేరకు పార్టీ కి కట్టుబడి ఉండడమా లేక సొంతగూటికి వెళ్లే అవకాశాలు ఉన్నాయా అంటూ కార్యకర్తల్లో గుసగుసలు వినిపించడం ప్రత్యేకతను సంతరించుకున్నది ఏది ఏమైనా వేచి చూడాల్సిందే.

# సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి భాగం)

మంగళవారం రాత్రి ఢిల్లీకి చేరుకున్నారు. తన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పార్టీ అగ్రనాయకులు ఖర్గే, సోనియా, రాహుల్ తదితరులతోపాటు ఇండియా కూటమి పార్టీల అధినేతలను కూడా రేవంత్ ఆహ్వానించ నున్నట్లు సమాచారం. సీఎంగా రేవంత్‌రెడ్డి పేరును ఖరారు చేయటానికి ముందు కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో ఆయనతో పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్ మంగళవారం ఉదయం 11 గంటలకు సమావేశ మయ్యారు. ఆ భేటీ గంటపాటు కొనసాగింది.

హైదరాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ ఎమ్మెల్యేల సమావేశం, ఎమ్మెల్యేల్లో అత్యధికులు రేవంత్‌రెడ్డి పేరును కాంగ్రెస్ శాసనసభాపక్ష (సీఎల్పీ) నేతగా ప్రతిపాదించటం మొదలైన పరిణామాలపై వారు చర్చించారు. అనంతరం, అక్కడికి పార్టీ తెలంగాణ పరిశీలకులు డీకే శివకుమార్, మాణిక్‌రావు ఠాక్రే తదితరులను రాహుల్‌గాంధీ పిలిపించారు. వారు వచ్చిన తర్వాత.. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అన్ని విధాల అర్హుడు, ఆయననే ముఖ్యమంత్రిగా చేద్దాం అని రాహుల్ గాంధీ తెలిపారు. రేవంత్‌ను సీఎంగా నిర్ణయించాం అని చెప్పి కొద్దిసేపటికే వెళ్లిపోయారు. కాగా రేవంత్ పేరు నిర్ణయమైన తర్వాత భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డిలను కేసీ వేణుగోపాల్ తన నివాసానికి పిలిపించి మాట్లాడారు. అనంతరం, వారిద్దరితో కలిసి ఆయన కారులో ఏఐసీసీ కార్యాలయానికి వెళ్లారు. వారితో కలిసే అక్కడ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, సీఎల్పీ నేతగా రేవంత్‌రెడ్డి పేరును కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నిర్ణయించిందని ప్రకటించారు. హైదరాబాద్‌లో జరిగిన సీఎల్పీ సమావేశం, నివేదిక తదితర అంశాలను కేసీ వేణుగోపాల్ ప్రస్తావించారు. 'సీఎల్పీ సమావేశంలో పార్టీ పరిశీలకులు డీకే శివకుమార్ ఠాక్రే, మురళీధరన్, జార్జి, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ విజయానికి కృషి చేసిన నాయకులను అభినందించడంతోపాటు సీఎల్పీ నేతను నిర్ణయించే బాధ్యతను కాంగ్రెస్ అధిష్ఠానానికి అప్పజెబుతూ ఆ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. మంగళవారం మధ్యాహ్నం డీకే శివకుమార్, ఠాక్రే.. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను కలుసుకుని హైదరాబాద్‌లో జరిగిన ఎమ్మెల్యేల సమావేశం గురించి నివేదిక సమర్పించారు' అని వేణుగోపాల్ తెలిపారు. ఈ నివేదికను పరిగణనలోకి తీసుకుని, సీనియర్ నేతలతో చర్చించిన అనంతరం సీఎల్పీ నేతగా రేవంత్‌రెడ్డిని నియమించాలని ఖర్గే నిర్ణయించారని వెల్లడించారు. తెలంగాణలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చేందుకు రేవంత్‌రెడ్డి కృషి చేస్తారని, సమర్థవంతమైన ప్రభుత్వం ఏర్పడుతుందని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం గురువారం ఉంటుందని తెలిపారు. విలేకరుల సమావేశంలో కేసీ వేణుగోపాల్‌తోపాటు డీకే శివకుమార్, ఠాక్రే, ఉత్తమ్, భట్టి పాల్గొన్నారు.

### సీఎం పదవి కోసం ఉత్తమ్, భట్టి ప్రయత్నాలు

సీఎంగా రేవంత్ పేరును కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించటానికి ముందు.. ఆ పదవికి తమ పేరును పరిశీలనలోకి తీసుకోవాల్సిందిగా అధిష్ఠానానికి విజ్ఞప్తి చేస్తూ ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క తమ ప్రయత్నాలు కొనసాగించారు. కర్ణాటక భవన్‌లో డీకే శివకుమార్‌ను ఉత్తమ్ కలిసి మాట్లాడారు. తమ ప్రాంతంలో అన్ని స్థానాలను గెలుచుకున్నామని, తాను ఏడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, కాబట్టి ముఖ్యమంత్రిగా తన పేరును పరిశీలించాలని ఆయన చెప్పినట్లు సమాచారం. మరోవైపు, భట్టి విక్రమార్క మహారాష్ట్ర భవన్‌లో మాణిక్‌రావు ఠాక్రేను కలుసుకున్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, డిప్యూటీ స్పీకర్‌గా పని చేశానని కాబట్టి, సీఎం పదవికి తన అర్హతలను పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నట్లు తెలిసింది. మరోవైపు ఖర్గే నివాసంలో సమావేశం అనంతరం రాహుల్ వెళ్లిపోయిన తర్వాత.. వేణుగోపాల్, డీకే, ఠాక్రే తదితరులు చర్చలను కొనసాగించారు. సీఎం పదవి కోసం ఉత్తమ్, భట్టి చేస్తున్న ప్రయత్నాల గురించి, వారిని బుజ్జగించడం గురించి చర్చించారు. ఈ నేపథ్యంలో, కేసీ వేణుగోపాల్.. భట్టి, ఉత్తమ్‌లను తన ఇంటికి పిలిపించి వారితో మాట్లాడారు. మంత్రిత్వశాఖల్లో ఏది కావాలో కోరుకోండి అని వారికి ఆయన చెప్పినట్లు సమాచారం. అంతకుముందు ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ వేణుగోపాల్, ఠాక్రేలతో చర్చలు జరిపానని, తాను సీఎం పదవిని కోరుకోవడంలో తప్పులేదని పేర్కొన్నారు. అయితే, అధిష్ఠానం నిర్ణయాన్ని శిరసావహిస్తానని స్పష్టం చేశారు.

### ఢిల్లీకి రేవంత్.. మంత్రివర్గ కూర్పుపై కసరత్తు

అధిష్ఠానం పిలుపు మేరకు రేవంత్‌రెడ్డి మంగళవారం బేగంపేట నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లారు. రాత్రి 10 గంటలకు ఢిల్లీ చేరుకున్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నేతలు షబ్బీర్ అలీ, సుదర్శన్ రెడ్డి ఉన్నారు. తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్.. రేవంత్‌కు స్వాగతం పలికారు. రేవంత్‌రెడ్డి సీఎల్పీ నేతగా ఎన్నికైన నేపథ్యంలో ఆయనకు ప్రొటోకాల్ ప్రకారం ప్రభుత్వ కాన్వాయ్‌ను ఏర్పాటు చేశారు. కానీ, రేవంత్ ప్రొటోకాల్ వద్దని తన కారులోనే వెళ్లిపోయారు. బుధవారం ఆయన పార్టీ అధ్యక్షుడు ఖర్గే, రాహుల్, కేసీ వేణుగోపాల్‌తో మంత్రివర్గ కూర్పుపై చర్చించనున్నారు.

నియోజకవర్గం పై తీవ్రంగా వుంది. ఆంధ్ర ప్రాంతానికి ఆనుకుని ఉన్న ఈ నియోజకవర్గ లో సోమవారం నుంచి వర్షపు ప్రభావం కనిపించింది. మంగళవారం ఉదయం నుంచి భారీ వర్షాలు పడుతున్నాయి. కేవలం అశ్వారావుపేటలోనే 24 గంటల్లో 75.8 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదు అయినట్టు తహశీల్దార్ తెలిపారు. కోస్తా ప్రాంతానికి అశ్వారావుపేట నియోజకవర్గం దగ్గరగా ఉంటుంది. ఆంధ్రాలో ఏర్పడ్డ ప్రతి తుఫాను ప్రభావం ఈ నియోజకవర్గంపై ఉంటుంది. దింతో రైతులకు పంట నష్టాలు కూడా భావిస్తాయి లోనే జరుగుతుంటాయి. ఇప్పుడు సంభవించిన తుఫాన్ కారణంగా నియోజకవర్గంలో వేల ఎకరాల వరి, వేరుశనగ, పత్తి పంటలకు నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనాలు వెల్లడిస్తున్నాయి. భారీ వర్షం కారణంగా చేతికొచ్చిన వరి, పత్తి, వేరుశనగ చేలు పంటలు నీట మునగాయి. వరి చేలు అయితే కోతకు సిద్ధంగా ఉన్నాయి. శనగ చేలు పెరకి ఆరబెట్టి వుంచారు.





పత్తి చేలు కూడా రెండవ దశ దూది తీతలో ఉంది. లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికి అంది సమయంలో ఈ మహమ్మారి తుఫాన్ రైతులకు శాపంగా మారింది. ఈ తుఫాన్ వర్ష ప్రభావం ఇంకా రెండు రోజులు ఉంటుందని అధికారులు వెల్లడిస్తున్నారు. ఇదే నిజమైతే ఇప్పటికే నీట మునిగి ఉన్న వరి, వేరుశనగ పంటల్లో మొలకలు వచ్చే ప్రమాదం వుందని రైతులు చెపుతున్నారు. ఈదుర గాలులు, భారీ వర్షాలతో మండలంలోని నారంవారిగూడేం తోపాటు చాలా చోట్ల భారీ చెట్లు, చెట్టు కొమ్మలు విరిగి రహదారులుకు అడ్డంగా పడ్డాయి. కొన్ని చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలపై కూడా పడినట్లు సమాచారం అందింది. వాటిలో కొన్నింటిని గ్రామపంచాయతీ సిబ్బంది తొలగించారు. జిల్లా కలెక్టర్ ఈ తుఫాన్ ప్రభావం నేపథ్యంలో జిల్లా మొత్తాన్ని రెడ్ అలర్ట్ ప్రాంతంగా ప్రకటించారు. దీంతో బుధవారం ఇంకా భారీ వర్షాలు కురిసే ప్రమాదం కూడా ఉందని తెలుస్తుంది. అధికారులు ఎవరూ సెలవుల్లోకి వెళ్ళనవద్దని చెప్పారు. ప్రాంతాల తుఫాన్ ప్రభావాన్ని ఎప్పటికప్పుడు జిల్లా కేంద్రానికి సమాచారం అందించాలని ఆదేశాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గంలో పంటలకు ఎంత నష్టం వాట్టిలిందనే పక్కా సమాచారం అందలేదు.

# సామాన్యుడు కూడా శక్తివంతంగా మారవచ్చు

- ప్రముఖ సైకాలజిస్ట్ డా. ప్రత్యూష సుబ్బారావు
- ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో ప్రోగ్రామింగ్ ఆఫ్ మైండ్ పై సదస్సు




యదార్థవాది, కొత్తగూడెం టౌన్ - 5, డిసెంబర్ : కులమత ప్రాంతాల ప్రస్తావన లేకుండా సామాన్యులు కూడా శక్తివంతంగా మారే అవకాశాలు ఉంటాయని ప్రముఖ సైకాలజిస్ట్, డాక్టర్స్ అసోసియేషన్ ఏపీ అధ్యక్షులు, డా. ప్రత్యూష సుబ్బారావు అన్నారు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు, రాజకీయాలకు, అతీతంగా స్ఫూర్తిదాయక ఆలోచనలు, దృఢవిశ్వాసంతో కూడిన ఆచరణ విధానాలు, సచ్చీల ప్రవర్తనతో ఉన్న సామాన్యులు కూడా శక్తివంతెలుగా మారే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆదివారం రాత్రి విద్యానగర్ లోని, ఏవి ఫంక్షన్ హాల్ లో, ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "ప్రోగ్రామింగ్ ఆఫ్ మైండ్' అనే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రకృతి ఆశ్రమం గౌరవాధ్యక్షులు డా. బత్తుల కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డా. సుబ్బారావు మాట్లాడుతూ.. ప్రపంచ మేధావులు తేల్చినటువంటి గొప్ప పరిశోధన ద్వారా అనేక ఆసక్తికర విషయాలు బయటపడుతున్నాయన్నారు. ఏ మనిషి అయినా తన ఆలోచనలను తను నియంత్రించుకోగలిగితే ఉన్నతమైన స్థానంలోకి వెళ్లగలరని ఆయన వెల్లడించారు. అనేకమంది సామాన్య కుటుంబాలలో జన్మించిన వ్యక్తులు, వాళ్ళ ఆలోచనలను, అలవాట్లను సరి చేసుకోవడం ద్వారా, అత్యుత్తమ వ్యక్తిత్వంతో, ప్రపంచస్థాయి నాయకత్వంలోకి వెళ్లిన అనేక ఉదాహరణలను ఆయన ఈ సందర్భంగా వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ సమాజం మారాలి,



టీచర్లు మారాలి, మేధావులు మారాలి, తల్లిదండ్రులు మారాలి, పిల్లల మారాలి, అని చెప్పే బదులు తామే మారి చూపించాల్సిన అవసరం ఉందన్నారు. మనుషుల ఆలోచనలను బట్టి ఎదుటి విషయాలు అలా అనిపిస్తాయన్నారు. ఈ సకల చరాచర జీవరాసులలో మనిషికి మాత్రమే మారగలిగే అవకాశం ఉందన్నారు. ముందు మనం మారడం ద్వారా మన కుటుంబాలు, మన గ్రామాలు, మన సమాజం లో మార్పు వస్తుందని ఆయన సమగ్రంగా వివరించారు. ఆనందంగా ఆరోగ్యం గా ఉండటం ప్రతి మనిషి హక్కు అన్నారు. ఈ విషయం పట్ల ఎవరికి ధ్యాస ఉండదన్నారు. ఇతరులు మారాలి అనుకోవడం కూడా మానసిక వ్యాధి అన్నారు. అనంతరం విజయవాడకు చెందిన మెజీషియన్, రిటైర్డ్ ఎంపీడివో ఆదినారాయణ మ్యాజిక్ ప్రోగ్రాం ద్వారా సభికులను కట్టిపడేశారు. ప్రకృతి ఆశ్రమం సభ్యులు డిపిఆర్ఓ శీలం శ్రీనివాస్, సింగరేణి ఏజీఎం డీజీఎంలు గోనే శ్రీకాంత్, శ్యామ్సుందర్, చంద్రశేఖర్, పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ డా. చిన్నప్పయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డా. వెంకట్, డా. విజయ్ లు డా. సుబ్బారావుకి మొక్కలు అందించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి ఐపీఎస్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్కె నజీమ్, పరమానందం పరివారం సభ్యులు , విశ్వమానవ పరిపూర్ణ లు, ఆశ్రమ నిర్వాహకులు జేబీ శౌరి, సుగుణ రావు, కే హెచ్ ప్రసాద్, మొక్కల రాజశేఖర్, నరేష్, ముస్తఫా లు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలు చేయించుకొని అధిక దిగుబడి పొందాలి

కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ..

**యదార్థవాది, కమాన్‌పూర్, 5 డిసెంబర్** : కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరి ఖిల్లా మరియు వ్యవసాయ శాఖ సంయుక్త సహకారంతో ప్రపంచ నేల దినోత్సవం అనే కార్యక్రమంను పెద్దపెల్లి జిల్లాలోని కమాన్ పూర్ మండలం గుండారం గ్రామం లోని రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ ఆకుల ఓదెల నేల పరిరక్షణ గురించి ప్రసంగించారు. రైతులు పంట భూముల్లో మోతాదుకు మించి విపరీతమైన రసాయనిక ఎరువులను వాడడం వల్ల ఆ నెలలో పండే పంటలు విషపూరితంగా మారుతున్నాయన్నారు.

ఇప్పుడు మనం తింటున్న ఆహార పదార్థాలు అన్ని కూడ కలుషితమేనని ఆవేదన వ్యక్తం చేశారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎ శ్రీనివాస్ మాట్లాడుతూ భూమికి ఎక్కువగా రసాయనిక ఎరువులకు బదులుగా సేంద్రియ ఎరువులను వాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరారు.

సేంద్రియ వ్యవసాయ సాగు వల్ల ఆరోగ్యాకరమైన ఆహారాన్ని ప్రజలకు అందించే దిశగా రైతాంగం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. డాక్టర్ కిరణ్ పిల్లి, మృత్తిక శాస్త్రవేత్త మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా తన భూమిలో భూసారా పరీక్షలు నిర్వహించుకోవాల్సిన అవసరాన్ని విస్మరించవద్దని, తప్పనిసరిగా ప్రతి సంవత్సరం చేయించాలని కోరారు. ఆ పరీక్షల ఆధారంగా ఆ భూములు ఏ పంటకు అనుకూలంగా ఉంటుందో, ఏ పంట సాగు చేస్తే దిగుబడి ఎక్కువగా వస్తుందో అధికారులు తెలుపుతారన్నారు. ఎప్పటికి ఒకే విధమైన పంట వేయడం వల్ల ఆ నెలలో సూక్ష్మ పోషక లోపం ఏర్పడుతుందన్నారు. భు సార పరీక్షల నమూనాను తీసుకోవడం గురించి రైలు రైతులకు వివరించారు. డాక్టర్ వెంకన్న, ఇతర విభాగ శాస్త్రవేత్త మాట్లాడుతూ తరుచు పంట మార్పిడి విధానాన్ని అవలంభించడం వల్ల నేల స్వభావం లో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఇలాంటి విధానాలు పాటిస్తే నేలలను పరిరక్షించుకోగలుగుతామన్నారు. ఉద్యాన విభాగ




శాస్త్రవేత్త శ్రీ భాస్కర్ రావు మాట్లాడుతూ మొక్కలు పెంపకం విరివిగా చేపట్టాలని, పరిశుభ్రత పాటించాలని నేలపరిరక్షణ లో రైతులతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరు తమవంతుబాధ్యతగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సృష్టికి ప్రతి సృష్టి చేసేఆధునిక కాలమైన మట్టిని సృష్టించలేమని అలాంటి ఏమోల్యమైన మట్టిని,ప్రకృతి వనరులను కాపాడుకుంటేనే మనుగడ సాధ్యమవుతుందన్నారు. రైతు సమన్వయ సమితి అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాల్లో అధికమవుతాదిలో ఎరువులు వాడకం తగ్గించి భూసార పరీక్షకు అనుగుణంగా సూచించిన మోతాదులో ఎరువులు వాడకంను పాటిస్తే పంటకు పెట్టే ఖర్చు తగ్గుతుందని రైతులు ఈ విధంగా ఆలోచించాలని కోరారు. డాక్టర్ వినోద్ కుమార్, వ్యవసాయ శాస్త్రవేత్త మాట్లాడుతూ నేలలో కార్బన్ శాతం ప్రతి సంవత్సరం తగ్గుతూ వస్తుందని దీనికి కారణం రైతులు పాటిస్తున్న పంట వ్యర్థాలు కాల్చివేత అని ఈ పనిని సాధ్యమైనంత వరకు రైతులు తగ్గించుకొని పంటవేర్థాలను భూమిలో కలియదన్నేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా జనము జీలుగా లాంటి పచ్చి రొట్టె ఏవులకు సంబంధించిన పంటలను వేసుకుంటూ వాటిని కూడా భూమిలో కలియదనితే కర్బన శాతం పెరిగి నేల యొక్క ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. నవ్య, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త మాట్లాడుతూ నేల యొక్క పరిరక్షణ మానవుల ఆరోగ్యం మీద ఏ విధంగా ప్రభావితం చేస్తుందో రైతులకు వివరించారు.



యం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దింతో జిల్లా కలెక్టర్ ప్రియాంక వాతావరణ శాఖ సూచనలు, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఈ క్రమంలో బుధవారం 6వ తేదీ కూడా ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు దినంగా ప్రకటించారు. భారీ వర్ష సూచన దృష్ట్యా జిల్లాలోని అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలకు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటించిన్నట్లు కలెక్టర్ తన ప్రకటనలో వెల్లడించారు. బాగా ఇప్పటికే హాస్టల్ లలో ఉన్న విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎట్టి పరిస్థితులలోనూ బయటకు రాకూడదని సూచించారు. బుధవారం నాడు తీవ్ర వర్ష ప్రభావం ఉన్న నేపథ్యంలో జిల్లా ప్రజలు కూడా ఎంతో అనివార్యమైతే తప్ప బయటికి రాకూడదని కలెక్టర్ చెప్పారు. ఏమైనా ప్రమాదాలు చోటు చేసుకుంటే వెంటనే సహాయానికి జిల్లా కంట్రోల్ రూం 08744241950 కు ఫోన్ చేయాలని కోరారు.

# రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కూనంనేని, కాంగ్రెస్సీ నేత సీతారాములు



యదార్థవాది, భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ - 5, డిసెంబర్ : తెలంగాణలో కాబోయే కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని మంగళవారం కొత్తగూడెం సిపిఐ పార్టీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులోని ఎల్లా హొటల్ లో కలిసి వారు కలిసి కొద్దిసేపు స్థానిక పరిస్థితులపై ముచ్చటించారు. తెలంగాణ ప్రజల బహుముఖ అభివృద్ధికి, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు రేవంత్ రెడ్డి తీవ్రంగా కష్టపడ్డారని సీతారాములు వివరించారు. పార్టీలోని అంతర్గత విభేదాలను రూపుమాపి చిన్న పెద్ద తేడా లేకుండా అందరిని కలుపుకు పోవడం వల్లే ఇంతటి విజయం సాధ్యమైందన్నారు. రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని తోపాటు సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, జాతీయ సభ్యులు చాడా వెంకట రెడ్డి, పల్లా వెంకట రెడ్డి తదితరులు ఉన్నారు.

# కేవీఆర్ విజయ రహస్యం సొంత మ్యానిఫెస్టో

(మొదటి పేజీ తరువాయి భాగం)

రాణిస్తున్నారు. కామారెడ్డిలో సీబీఎస్ఈ సిలబస్‌తో ఒక పాఠశాలను నిర్వహిస్తున్నారు. కామారెడ్డిలో, హైదరాబాద్, బెంగళూరు వంటి మహానగరాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఆయనకు ఆ రెండు నగరాల్లో వాణిజ్య భవనాలు ఉన్నాయని.. వాటి ద్వారా రూ.కోట్లలోనే ఆదాయం వస్తుందని సమాచారం. ఆ భరోసాతోనే ఆయన ఈ ఎన్నికల్లో సొంత మ్యానిఫెస్టోతో ప్రజల ముందుకు వెళ్లారు. అయితే, ఈ విజయం ఆయనకు అంత సులభంగా.. కేవలం డబ్బు వల్లనే దక్కలేదు. ఆయన గెలుపు వెనుక కఠోర శ్రమ ఉంది. ఐదేళ్ల పోరాటం ఉంది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కేవీఆర్ తన సొంత మ్యానిఫెస్టోతో ప్రజల్లోకి వెళ్లారు. రూ.150 కోట్ల సొంత నిధులతో కామారెడ్డిని అభివృద్ధి చేస్తానని, ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ప్రతీ మండల కేంద్రంలో కార్పొరేట్ ఆస్పత్రి, కామారెడ్డి జిల్లా కేంద్రంలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి, కార్పొరేట్ స్కూల్, కాలేజీ నిర్మిస్తానన్నారు. యువతకు ఉపా?ధి శిక్షణ కేంద్రం, రైతుల కోసం రైతు సేవా కేంద్రాలు, ఊరురా సీసీ కల్లాల నిర్మాణం ఆయన మ్యానిఫెస్టోలో ముఖ్యమైనవి. తాను ఎమ్మెల్యేగా గెలిచినా, ఓడినా ఈ మ్యానిఫెస్టోను అమలు చేస్తానని ఆయన ప్రకటించారు. మ్యానిఫెస్టోకు సంబంధించిన ప్రత్యేక బుక్‌ను రూపొందించి నియోజకవర్గంలోని ప్రతీ ఇంటింటికి చేర్చారు.

కామారెడ్డి మాస్టర్‌ప్లాన్‌పై వెంకటరమణారెడ్డి రైతులతో కలిసి ఉద్యమంలో పాల్గొన్నారు. మున్సిపాలిటీలో భూకబ్జాలు, అక్రమాలు, అవినీతి జరుగుతున్నాయంటూ ఆయన ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో విచారణ జరిగింది. కామారెడ్డి మాస్టర్ ప్లాన్‌పై 45రోజుల పాటు ఆందోళనలు కొనసాగాయి. దీంతో ప్రభుత్వం దిగి వచ్చి మాస్టర్ ప్లాన్‌ను రద్దు చేసింది. దీంతో, మాస్టర్‌ప్లాన్ బాధిత రైతులు, ఆయా గ్రామాల ప్రజలు ఈ ఎన్నికల్లో వెంకట రమణారెడ్డికి అండగా నిలిచారు. ధాన్యం, మక్కల కొనుగోళ్లలో నిర్లక్ష్యంపైనా ఆయన రైతులతో కలిసి అనేక ఉద్యమాలు చేశారు. మహిళా సంఘాల వడ్డీ బకాయిల కోసం కూడా కేవీఆర్ 2018లో పోరాటం చేశారు. నిరవధిక నిరాహార దీక్షకు దిగడంతో ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసింది. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు రావాల్సిన వడ్డీ బకాయిలను విడుదల చేసింది. ధరణి పోర్టల్ ద్వారా తలెత్తిన సమస్యలపైనా కేవీఆర్ నిరాహార దీక్ష చేపట్టారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో ఆలయాల నిర్మాణం, అభివృద్ధితో పాటు కులసంఘాలు, ఫంక్షన్ హాళ్ల నిర్మాణానికి కేవీఆర్ కోట్ల రూపాయల సహాయం చేశారు. కులసంఘాలు, ఫంక్షన్‌హాళ్ల నిర్మాణాలకు, ఆలయాల అభివృద్ధికి ఇసుక, ఇటుక, సిమెంట్ లాంటి ముడి సరుకును ఆయనే స్వయంగా పంపించేవారు. లేబర్లకు, మేస్త్రిలకు తానే స్వయంగా కూలీ డబ్బులు ఇచ్చేవారు. వీటికి సొంత డబ్బులు రూ.50కోట్ల–రూ.70కోట్ల వరకు వెచ్చించారని చెబుతారు. ఒక వైపు ప్రజా సమస్యలపై పోరాటాలు, ఉద్యమాలు చేస్తూనే మరోవైపు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు కేవీఆర్.




**యదార్థవాది, అమరావతి, 5 డిసెంబర్ :** ఏపీ ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురైంది. ఫీజు నియంత్రణ మండలి ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజులు ఖరారు చేసిన ప్రక్రియను ధర్మాసనం తోసిపుచ్చింది. ఇంజనీరింగ్ కళాశాలల ఖర్చులలో భాగంగా కమిషన్ విధించిన పరిమితులు చెల్లవని హైకోర్టు స్పష్టం చేసింది. కమిషన్ కేవలం రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసమే ఇలాంటి చట్ట వ్యతిరేక ప్రక్రియను చేసిందని న్యాయస్థానం పేర్కొంది. కమిషన్ చట్ట ప్రకారంగా తిరిగి ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజులు ఖరారు చేయాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కళాశాల తరపున న్యాయవాది మతుకుమిల్లి శ్రీవిజయ్ వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి, రెగ్యులేటరీ కమిషన్ తరపున సుదేశ్ ఆనంద్ వాదనలు వినిపించారు.

## అందరి సహకారంతో ఎన్నికలు విజయవంతం

### సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు

### కోరుట్ల నియోజకవర్గం ఎన్నికల అధికారి సోమ రాజేశ్వర్

**యదార్థవాది, కోరుట్ల, 5 డిసెంబర్ :** అందరి సహకారంతో అసెంబ్లీ ఎన్నికలను విజయవంతంగా ముగించడం జరిగిందని కోరుట్ల నియోజకవర్గ ఎన్నికల అధికారి సోమ రాజేశ్వర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రశాంతంగా ముగియడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.. ఎన్నికల నిర్వహణలో సహాయక రిటర్నింగ్ అధికారులు, ఏవోలు,సెక్టోరల్ అధికారులు, రూట్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, సహాయక ప్రెసైడింగ్ అధికారులు, పోలీసు సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు ,వెబ్ కాస్టింగ్, ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, వీఎస్టీ అకౌంటింగ్ బృందాలు, ఏఈవోలు తదితరులు సంపూర్ణ సహకారం అందించారన్నారు.. అందరి సహకారంతో ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగిందన్నారు.. ఎన్నికలు విజయవంతనికి సహకారం అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## బీఆర్ఎస్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### ఎంపీపీ తోటి నారాయణ

**యదార్థవాది, కోరుట్ల, 5 డిసెంబర్ :** కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కోరుట్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు తోటి నారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు విశ్రాంతి లేకుండా కష్టపడ్డ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచ్లు ,ఎంపీటీసీలకు సొసైటీ చైర్మన్ లకు డైరెక్టర్లకు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, వివిధ క్యాడర్ లోని నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కోరుట్ల నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరిని పార్టీ ఎల్లవేళలా గుర్తిస్తుందని తోటి నారాయణ

స్పష్టం చేశారు.. కోరుట్ల ఎమ్మెల్యేగా గెలుపొందేందుకు రాత్రింబవళ్లు శ్రమించిన ప్రతి ఒక్కరికి పార్టీలో సంచితస్థానం లభిస్తుందని మీ కష్టాలను ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఎన్నటికీ మర్చిపోలేరని ఆయన తెలియజేశారు.. రానున్న ఐదు సంవత్సరాలలో పార్టీని కోరుట్ల నియోజకవర్గంలో మరింత బలోపేతం చేస్తామని అదేవిధంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

సాబీర్ పాష మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రియాంకను కలిసి వినతి పత్రం ఇచ్చారు. కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలపై సమగ్ర సర్వే నిర్వహించి జరిగిన నష్టంపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని కలెక్టరు ను ఆయన కోరారు. రైతుల సమస్యలు పంట నష్టం చొరవ చూపాలని అభ్యర్థించారు. మిచౌంగ్ తుఫాన్ ప్రభావం భద్రాద్రి జిల్లా పై కూడా అధికంగా ఉందన్నారు. సోమవారం నుంచి వర్షం మొదలైందని మంగళవారం నాడు చాలా మండలాల్లో వర్షపాతం భారీగానే నమోదు అయిందని కలెక్టర్ కు సాబీర్ వివరించారు.

కురుస్తున్న వర్షాలకు పత్తి, వరి, వేరుశనగ, మొక్కజొన్న పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు నష్టపోయారని తెలిపారు. కాగా మరో రెండు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా వరి పంట చాలా చోట్ల కోతకు వచ్చిందని



భారీ వర్షపాతం చాలా నష్టాన్ని తొలగించేలా ఉందన్నారు. అప్పులు చేసి పంటలు సాగు చేసిన గిరిజన, గిరిజనేతర పేద రైతులు గుండె నిబ్బరం కోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేసి జరిగిన నష్టంపై సర్వే చేపట్టి తగు నివేదికని ప్రభుత్వానికి వేగంగా అందించడం ద్వారా నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చొరవ తీసుకోవాలని కలెక్టరును అభ్యర్థించినట్లు సాబీర్ పాష తెలిపారు.

## శ్రీఅయ్యప్పస్వామి మాల స్వీకరించిన భక్తులు



**యదార్థవాది, కమాన్‌పూర్, 5 డిసెంబర్ :** మంగళవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని ఎన్ టి పి సి, ( పి టి ఎస్) హరి హర దేవాలయం ప్రాంగణం లోని అయ్యప్పస్వామి దేవాలయంలో ఆలయ పూజారి, గురుస్వామి బ్రహ్మశ్రీ వామనశర్మ చేతుల మీదుగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ సభ్యుడు మరియు పెద్దపల్లి ఎమ్ ఎల్ ఏ కాంటెస్టేడ్ అభ్యర్థి జనగామ అయ్యప్ప మాల ధరించారు. అనంతరం గురుస్వాముల ద్వార తెలుసుకున్న విషయాలను మరియు వివిధ పుస్తకాలలో వివరించిన అయ్యప్ప స్వామి విశిష్టతలను నియమాలను జనగామ తిరుపతి అయ్యప్ప ధర్మ ప్రచారంలో భాగంగా వెల్లడించారు. అయ్యప్ప స్వామి మండల కాలదీక్ష తీసుకుని దైవత్వాన్ని ప్రపంచానికి చాటాలి అని పిలుపునిచ్చారు. పదునెనిమిది మెట్లలో ఒక్కో మెట్టుకు ఒక్కో దేవత వుంటుంది అని మోక్ష సామ్రాజ్య కైవసానికి ఈ మెట్లు ఉపకరణాలు అని శాస్త్రం చెప్పుతుంది అని తెలిపారు. ఈ సోపానాలపై పద్దెనిమిదిమంది దేవతలను ఆవాహన చేశారు అని ఎనిమిది మంది దిక్పాలకులు, నాలుగు వేదాలు, రెండు శాస్త్రాలు, అవిద్య, విద్య, జ్ఞానం, అజ్ఞానం అన్నీ కలిపి మొత్తం పద్దెనిమిది మెట్లుగా ఇక్కడ వున్నాయి అని అన్నారు. నలభై ఒక్క రోజులు దీక్ష చేసి ఇరుముడితో వెళ్ళినవారు మాత్రమే ఈ మెట్లు ఎక్కడానికి అర్హులు అని అన్నారు.

అయ్యప్ప దీక్షకు చన్నీటి స్నానం, భూశయనం, పాదచారులై నడవడం, ఒంటిపూట భోజనం, బ్రహ్మచర్యం, మద్యమాంసాదులు, మసాల దినుసులు వంటి తామసకారకాలైన పదార్థాలను త్యజించడం వంటి నియమాలు పాటించాలి అని అన్నారు. మాల ధరించిన స్వాములు రెండుపూటలా చన్నీళ్ళ స్నానం చేయడం వల్ల వారికి మంచి ఆరోగ్యాన్ని చేకూర్చడమే కాక, మనసును ప్రశాంతంగా ఉంచి భగవధ్యానానికి తోడ్పడుతుంది అని అన్నారు. తులసి, రుద్రాక్షల లోని స్వాభావిక ఔషధ గుణాలు అనారోగ్యానికి గురికాకుండా కాపాడుతాయి అని రక్తపోటు, మధుమేహం మొదలైన ఎన్నో రోగాల అదుపుకు ఉపకరిస్తాయి అని ఆయన తెలిపారు. చెప్పులు తొడగరాదనే నియమం వెనుక ఎన్నో ఉద్దేశాలు ఉన్నాయి అని ఇందువల్ల భక్తులకు కష్టాలను సహించే శక్తి కలుగుతుంది అని శరీరం అంతా రక్త ప్రసరణ సక్రమంగా అవుతుంది అని అన్నారు. అయ్యప్ప దీక్షలో దరించే నలుపు రంగు వస్త్రాలు తమోగుణాన్ని సూచిస్తుంది అని అన్నారు.

పంబా తీరంలో వంట చేసిన 108 పొయ్యిల నుంచి సేకరించిన బూడిదను జల్లించి స్వామికి అభిషేకించగానే దానికి ఎనలేని శక్తి కలిగి సర్వరోగ నివారిణిగా తయారై ప్రాణదాతగా ఉపయోగపడుతుంది అని అటువంటి మహిమాన్వితమైన విభూతి, గంధం ధరించడం వల్ల చక్కటి వర్చస్సు, మనోబలం కలుగుతాయి అన్నారు. స్వాములు కులమతాలకు అతీతంగా మనుషులంతా ఒక్కటే అనే సంకేతాన్ని కూడ సమాజంలోకి పంపుతున్నారు అని అన్నారు. మండల దీక్షను ముగించుకొని దర్శనానికి వెళ్ళే స్వాముల ఇరుముడిలో రెండు భాగాలు వుంటాయి అని అన్నారు. ముందు భాగంలో ఉండే ఆవునెయ్యి భక్తుని ఆత్మతో సమానం అని కొబ్బరికాయ దేహంతో సమానం అనగా భక్తులైన వారు ఆత్మతో సమానమైన నేతితో స్వామికి అభిషేకం చేసి (ఆత్మార్పణ గావించి) దేహం వంటి కొబ్బరికాయను స్వామి సన్నిధిలోగల హోమగుండంలో వేస్తారు అని ఈ సందర్భంగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యులు జనగామ తిరుపతి వివరించారు. ఇంకా కార్యక్రమంలో గురుస్వాములు నందం నాగవర్దన్ రావు, చిప్ప క్రిష్ణప్రసాద్, మోహిత్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీనామా రచ్చ

(మొదటి పేజీ తరువాయి భాగం)

సిద్ధంగా లేదని దాదా తెలిపాడు. కోహ్లీ తన నిర్ణయాన్ని మార్చుకోకపోవడంతో రోహిత్‌ను తానే ఒప్పించానన్నాడు. మూడు ఫార్మాట్లలో కెప్టెన్సీ వహించడం ఎవరికైనా కష్టమేనని, అది వారి ప్రదర్శనపై ప్రభావం చూపుతుందన్నాడు. నాటి పరిణామాలతో ఎవరిని కెప్టెన్‌గా చేయాలన్న సెలెక్షన్ కమిటీ నిర్ణయంలో తాను జోక్యం చేసుకోలేదన్నాడు. బోర్డు అధ్యక్షుడిగా భారత క్రికెట్ ఉన్నతికి తనవంతు కృషి చేశానని సౌరవ్ అన్నాడు. కోహ్లీ టీ20 కెప్టెన్సీనుంచి తప్పుకోవడంతో తెల్ల బంతి ఫార్మాట్‌కు ఇద్దరు కెప్టెన్లు ఉండడం మంచిది కాదనే భావనతో రోహిత్‌కు పగ్గాలు ఇవ్వడం జరిగిందని సౌరవ్ వివరించాడు.

### కోహ్లీ మాట మారుస్తున్నాడా..చేతన్‌శర్మ

కోహ్లీ కెప్టెన్సీ నుంచి తప్పుకుంటానన్నప్పుడు కొంతకాలం కొనసాగాలని సౌరవ్ కోరినట్టు అప్పటి చీఫ్ సెలెక్టర్ చేతన్ శర్మ తెలిపాడు. 2021 డిసెంబర్‌లో సౌరవ్-కోహ్లీ మధ్య స్పర్థపై మాట్లాడుతూ గంగూలీ అభ్యర్థనను కాదన్న కోహ్లీ తర్వాత తనను కెప్టెన్‌గా కొనసాగాలని బోర్డు కోరలేదని చెప్పడం తనను ఆశ్చర్యపరిచిందన్నాడు. కోహ్లీ ఎందుకో నిజాన్ని దాస్తున్నాడని, దీనిపై అతడే వివరణ ఇవ్వాలన్నాడు. ఒక ఆటగాడు తన అభిమతానికి ప్రాధాన్యం ఇస్తూ బోర్డు అధ్యక్షుడిని బాధ్యుడిని చేయడం తగదన్నాడు. అది బోర్డుకు, ఆటగాళ్లకు మధ్య దూరం పెంచుతుందన్నాడు. ఎవరిది తప్పు, ఎవరిది ఒప్పు అన్నది పక్కనబెడితే ఇటువంటి విషయాలలో గోప్యత అవసరమన్నాడు.





**యదార్థవాది, భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ - 5, డిసెంబర్ :** జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో అసెంబ్లీ ఎన్నికలను అధికారులు సమర్థవంతగా నిర్వహించిన నేపథ్యంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక , జిల్లా ఎస్పీ వినీత్ లతోపాటు పలువురు అధికారులను సాబీర్ కలిసి అభినందనలు తెలిపారు. మంగళవారం ఆయన కలిసి అధికారులకు పుష్పగుచ్చాలను అందించి శాలువాలు కప్పి ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా ప్రభావితం కావడంతో రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయన్నారు. ఎన్నికలు ఆద్యాంతం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా ఎన్నికల యంత్రాంగం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంవెల్లే ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందన్నారు. కొత్తగూడెం నుంచి సిపిఐ అభ్యర్థిగా కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యేగా గెలవడం వల్ల తమపై కూడా బాధ్యత పెరిగిందన్నారు. ప్రజా అవసరాలు, సమస్యలపై భవిష్యత్తులో సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యల పరిస్కారంకోసం అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా సాబీర్ కోరారు.

## మిచాంగ్ తుఫాన్ తో నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తి



**యదార్థవాది, సత్తుపల్లి, 5 డిసెంబర్ :** మిచాంగ్ తుఫాను కారణంగా సత్తుపల్లి లోని జేవిఆర్‌ఓసి లో 25 వేల టన్నుల బొగ్గు , కిష్టారం ఓసి లో 125 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. సోమవారం రాత్రి కురిసిన వర్షంతో పాటు మంగళవారం ఉదయం నుంచి నిరంతరాయంగా భారీగా కురుస్తున్న వర్షానికి ఓపెన్ కాస్ట్ గనుల్లోకి పెద్ద ఎత్తున నీరు చేరింది. మంగళవారం వర్షం తీవ్రంగా ఉండటంతో మోటార్లతో నీళ్లు లాగిస్తున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. బొగ్గు ఉత్పత్తి చేసేందుకు అవకాశం లభించడం లేదు. మంగళవారం సాయంత్రం బాపట్ల దగ్గర తుఫాను తీరం దాటడంతో వర్షపు ఉధృతి ఇక్కడ ఎక్కువగా ఉంది. ఇప్పటికే జిల్లా యంత్రాంగం అతి భారీ వర్షాలకు అవకాశం ఉంటుందని జిల్లా మొత్తాన్ని రెడ్ అలర్ట్ ప్రకటించారు. సత్తుపల్లి, మధిరలో లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలకు వరద సహాయం కోసం 2 ఇంఫ్లాటెడ్ రెస్క్యూ బోట్స్, అవుట్ బోట్ మోటార్స్ సిద్ధం చేశారు. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ప్రత్యేక చొరవతో జిల్లాలో విపత్తుల సమయంలో సత్వర సహాయక చర్యలకు ఒక్కొక్కటి రూ. 6 లక్షలతో రెండు బోట్లు కొనుగోలు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో 20 మందికి బోట్లపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఒక్కో బోట్ 8 మందిని మోసుకొని పోతుంది. ప్రస్తుత భారీ వర్షాల నేపథ్యంలో సత్తుపల్లి, మధిరలలో ఈ బొట్లు, సిబ్బందితో సహా సహాయక చర్యలు చేపడుతున్నారు. విద్యుత్ సరఫరాలకు నిరంతరం అంతరాయం కలుగుతోంది. వర్షాల కంటే కూడా చల్లగా ఉన్న ఈదురు గాలులా తీవ్రత అధికంగా ఉండటంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే రాగమయి విజయం వెనక మహిళా ఓటర్లు..!

- **ఆ గ్యారంటీలే టిఆర్ఎస్ పార్టీ కొంప ముంచాయి...!!**

**యదార్థవాది, సత్తుపల్లి - 5, డిసెంబర్ :** కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయం వెనుక మహిళా ఓటర్లే కీలకమని విశ్లేషణలు చెబుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలలో నాలుగు మహిళా ఓటర్లను విపరీతంగా ఆకర్షించాయని బిఆర్ఎస్ పార్టీ పోస్టుమార్టం లొ వెల్లడించింది. సత్తుపల్లి నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కాంగ్రెస్ అభ్యర్థి రాగమయి చేతిలో ఘోరంగా ఓడిపోయారు. సండ్ర పై రాగమయి 19440 ఓట్ల మెజార్టీతో గెలిచారు. టికెట్టు ఆలస్యంగా ఖరారు అవ్వటం చేతిలో డబ్బులు లేకపోవడం రాగమయిని ఈ ఎన్నికలు భయపెట్టాయి. మరోవైపు సండ్ర ఆర్థిక బలంతో పాటు క్యాడర్ కూడా బలంగా ఉంది. ఓటుకు రెండు వేలకు పైబడి సండ్ర పంపకాలు చేయడం గమనార్హం. అదే క్రమంలో రాగమయి వెయ్యి రూపాయలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. కొన్నిచోట్ల అనివార్యంగా డబ్బులు నామమాత్రంగా ఇచ్చినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో రాగమయికి అనూహ్యంగా అంచనాలను తలకిందులు చేస్తూ భారీ మెజారిటీ వచ్చింది.

దీంతో సిట్టింగ్ ఎమ్మెల్యే సండ్రతోపాటు బిఆర్ఎస్ శ్రేణులు కంగుతిన్నాయి. కాగా సండ్ర వెంకట వీరయ్య లకు ప్రజల్లో మంచి పేరు ఉంది. ఇరు పార్టీల అభ్యర్థులను వ్యక్తిగతంగా ఎవరు విమర్శించటానికి అవకాశం లేని తెరిచిన పుస్తకాల లాంటివారు. అయినప్పటికీ జయాపజయాల్లో భారీ తేడా ఉండటం రాజకీయ విశ్లేషకులను విస్మయపరిచింది. ఎన్నికల ఫలితాలపై లోతైన విశ్లేషణలు రెండు పార్టీలు చేస్తున్నాయి. కాంగ్రెస్ గెలుపుకు మహిళల ఓటర్లే ప్రధానమని అందరూ భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో నాలుగు గ్యారెంటీలు మహిళలను ఆకర్షించాయి. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి నెల రు.2500, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందించడం, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా ఇంటి స్థలంతో పాటు 5 లక్షల రూపాయలు ఇస్తామనటంతో మహిళలు కాంగ్రెస్ పట్ల ఆకర్షితులయ్యారు. వృద్ధులకు నాలుగు వేల రూపాయల పెన్షన్, రైతులకు రెండు లక్షల రూపాయల వరకు పంట రుణమాఫీ, రైతు భరోసా, పెట్టుబడి సహాయం, కొందరు రైతులు ఇటువైపు మొగ్గు చూపగా, విద్యా వికాస పథకంతో విద్యార్థులకు ఐదు లక్షల రూపాయలు, వ్యవసాయ కూలీలకు పన్నెండు వేల రూపాయలు ఆకర్షించాయి. ఈ పథకాలు అమలు పై ఆశలు పెంచుకున్న వీరు ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ వైపు తిరిగినప్పటికీ ఓట్లను మాత్రం కాంగ్రెస్ కే వేయడం జరిగిందని విశ్లేషణలు చెప్తున్నాయి. దీంతో అంశాల వారీగా బిఆర్ఎస్ పార్టీ పోస్టుమార్టం నిర్వహించింది. పోస్టుమార్టం లో వార్డుల వారీగా, గ్రామాల వారీగా చేసిన పరిశీలనలో అసలు విషయం తేటతెల్లమైంది. బిఆర్ఎస్ పార్టీకి దగ్గరిగా ఉన్న ముస్లిం మైనార్టీలు ఈసారి దూరం జరిగారు. బిజెపికి బీటింగా భావించడమే ప్రధాన కారణమని ఆ అవర్గాల నేతలు అంటున్నారు. పదిహేను సంవత్సరాలు పాటు ప్రజలతో మమేకమై నిరంతరం ప్రజా సేవలో ఉన్న సండ్ర అపజయం అనూహ్యమేనని ఆయన వర్గీయులు అంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం కృషిచేసిన వారి కుటుంబాల్లోని మహిళలు కూడా కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆదిశగా జరిపిన విచారణలో వెల్లడైన విషయాలు విస్మయానికి గురి చేస్తున్నాయి. నిత్యం ప్రజల్లో ఉంటూ వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులను



చేపట్టినప్పటికీ ప్రజాకర్షణ పథకాలకు ప్రజలు ఓట్లు వేయటం జరిగిందని భావిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో ప్రభుత్వ ఉద్యోగులు కూడా వివిధ కారణాలవల్ల 965 ఓట్ల ఆధిక్యాన్ని కాంగ్రెస్ కు అందించడం గమనార్హం. ఐదు మండలాల్లోనూ కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఓట్లు పోలయ్యాయి. తల్లాడలో 1770, కల్లూరులో 4010, పెనుబల్లిలో 2641, సత్తుపల్లిలో 6917, వేంసూర్ లో 3137 ఓట్ల ఆధిక్యం కాంగ్రెస్ కు లభించింది. తల్లాడ మండలం స్టేజి పినపాక నుంచి ప్రారంభమైన కౌంటింగ్ లో మొదటి రౌండ్లో మాత్రమే 203 ఓట్ల మెజార్టీ బిఆర్ఎస్ కు రాగా ఆ తర్వాత నుంచి జరిగిన 20 రౌండ్ల కౌంటింగ్ లోనూ కాంగ్రెస్ పార్టీ ఆదిక్యం కనబరిచింది. మొత్తంగా రాగమయికి 19440 ఓట్ల మెజార్టీ లభించింది. ఈ పరిణామం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మంచి జోష్ ను నింపింది.

## సురక్షిత నగరం హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి భాగం)

హైదరాబాద్‌లో 299.2 కేసులు నమోదైనట్టు నివేదిక వెల్లడించింది. 20 లక్షలకు పైగా జనాభా ఉన్న 19 నగరాల్లో నమోదైన కేసులను పరిగణనలోకి తీసుకొన్న ఎన్సీఆర్బీ ఈ ర్యాంకులు ఇచ్చింది. అయితే కోల్‌కతాలో మహిళలపై జరిగిన నేరాలు 2021తో(1,783 కేసులు) పోల్చితే 2022లో(1,890 కేసులు) పెరిగాయి. మహిళలపై నేరాల రేటు ఈ నగరంలో ప్రతి లక్ష జనాభాకు 27.1గా నమోదైంది. 11 రేప్ కేసులు, 34 హత్య కేసులు నమోదయ్యాయి.

### తెలంగాణలో తగ్గిన మర్డర్లు

తెలంగాణ పోలీసులు తీసుకుంటున్న పటిష్టమైన చర్యల వల్ల రాష్ట్రంలో మర్డర్ల సంఖ్య భారీ గా తగ్గుముఖం పట్టింది. కఠినమైన చర్యలు, వేగవంతమైన దర్యాప్తు, కఠిన శిక్షలు, చేపడుతున్న అవగాహన కార్యక్రమాల వల్ల ఏటా హత్యలు తగ్గుతున్నాయి. 2021తో పోల్చితే.. 2022లో హత్యల రేటు 12.5 శాతం తగ్గింది. ఎన్సీఆర్బీ ప్రకారం 2021లో 1,026 హత్య కేసులు నమోదవగా గత ఏడాది ఆ సంఖ్య 937కు తగ్గింది. ఈ హత్య కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు పడేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు.



**యదార్థవాది,హనుమకొండ,5 డిసెంబర్ :** కొత్తగూడెం నుండి సిపిఐ ఎమ్మెల్యే గా ఘన విజయం సాధించిన రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనమనేని సాంబశివరావు ను మంగళవారం హైదరాబాద్ లో హనుమకొండ జిల్లా సిపిఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మక్దూం భవన్ లో కూనంనేని సాంబశివరావు ను కలిసి శాలువా, పూల బొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కల్లపల్లి శ్రీనివాస్ రావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహయ కార్యదర్శి తోట బిక్షపతి, జిల్లా సమితి సభ్యులు కొట్టెపాక రవి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మిగ్‌జాం కల్లోలం

(మొదటి పేజీ తరువాయి భాగం)

హెచ్చరించింది.

బంగాళాఖాతం సముద్ర తీర రాష్ట్రాలను వణికించిన మిగ్‌జాం తుఫాన్ తీరం దాటింది. మంగళవారం మధ్యాహ్నం 12.30 నుంచి 2.30 గంటల మధ్య సమయంలో ఏపీలోని బాపట్ల సమీపంలో తీరం దాటిందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ సమయంలో తీరం వెంబడి గంటకు 90-100 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచాయి. మిగ్‌జాం తుఫాన్ ఏపీతో పాటు తమిళనాడులోని తీర ప్రాంత జిల్లాల్లో తీవ్ర నష్టం చేకూర్చింది. వర్షాలు, ఈదురుగాలుల తీవ్రతతో రైతులకు తీవ్ర నష్టం జరిగింది. వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. పశ్చిమ గోదావరి, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో నష్టం ఎక్కువగా జరిగింది. రాయలసీమ ప్రాంతంలోని కొన్ని జిల్లాల్లోనూ తుఫాను ప్రభావం కనిపించింది.

వరి, పొగాకు, పసుపు, అరటి, పలు ఇతర పంటలు దెబ్బతిన్నాయి. భారీ వర్షాలు కురవడంతో చెరువులు, కాలువులు పొంగిపొర్లాయి. పలుచోట్ల రహదారులు కోతకు గురయ్యాయి. పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నేల కూలాయి. తుఫాను ప్రభావంతో అమరావతిలోని సచివాలయంలో ప్రభుత్వ ఈ -ఆఫీస్ నెట్‌వర్క్ నిలిచిపోయింది. తుఫాన్ పరిస్థితులపై సీఎం జగన్ మంగళవారం ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తక్షణం సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తుఫాను ప్రభావిత ప్రజలకు ఆహార ధాన్యాలను పంపిణీ చేయాలని సూచించారు. తుఫాను సహాయ చర్యల కోసం ప్రభావిత జిల్లాలకు ప్రభుత్వం రూ.22 కోట్లు విడుదల చేసింది. బాపట్ల, గుంటూరు, కృష్ణా, చిత్తూరు తదితర ప్రభావిత జిల్లాల్లో హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు చేసింది.

### ఒడిశా దక్షిణ జిల్లాలపైనా ప్రభావం

మరోవైపు మిగ్‌జాం తుఫాన్ తమిళనాడు రాజధాని చెన్నై నగరంతో పాటు తొమ్మిది తీర ప్రాంత జిల్లాల్లో కల్లోలం సృష్టించింది. సోమవారం కుండపోత వానలు కురవగా.. మంగళవారం కాస్త విరామం ఇచ్చాయి. భారీ వర్షాల ప్రభావంతో ప్రభావిత ప్రాంతాలు అతలాకుతలం అయ్యాయి. వరద నీరు పోటెత్తడంతో లోతట్టు జలమయమయ్యాయి. రహదారులపైకి కూడా పెద్దయెత్తున నీరు చేరడంతో జనజీవనం పూర్తిగా స్తంభించింది. విద్యుత్తు సరఫరా, ఇంటర్నెట్ సేవలకు అంతరాయం ఏర్పడింది. ఒడిశాలోని దక్షిణ జిల్లాలపై కూడా మిగ్‌జాం తుఫాన్ ప్రభావం చూపింది. మల్కాన్‌గిరి, కోరపుట్, రాయగఢ, గజపతి, గంజాం జిల్లాల్లో సహాయక చర్యల నిమిత్తం ఐదు విపత్తు నిర్వహణ బృందాలు, ఎనిమిది అగ్నిమాపక విభాగం బృందాలను రంగంలోకి దించినట్టు రాష్ట్ర స్పెషల్ రిలీఫ్ కమిషనర్ సత్యబ్రత సాహు పేర్కొన్నారు.

# గులాబీ సైనికుడికి కన్నీటి వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి భాగం)

కన్నీటి వీడ్కోలు పలికారు. జనగామ జిల్లాలోని చిల్పూరు మండలం రాజవ రంలో మంగళవారం సంపత్‌రెడ్డి భౌతిక కాయానికి అంత్యక్రియలు నిర్వహించగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. హైదరాబాద్ నుంచి రోడ్డుమార్గంలో రాజవరానికి చేరుకొన్న కేటీఆర్.. సంపత్‌రెడ్డి భౌతికకాయంపై పూలమాల వేసి, నివాళులర్పించారు. పాగాల కుటుంబసభ్యులను పరామర్శించి, ఓదార్చారు. సంపత్‌రెడ్డి మృతి చెందిన విషయం తెలియగానే రాజవరం చేరుకొన్న జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి సోమవారం నుంచి మొదలుకొని మంగళవారం పాగాల అంత్యక్రియలు పూర్తయ్యే వరకు అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు సంపత్‌రెడ్డి అంత్యక్రియల్లో ఎలాంటి లోటుపాట్లు జరుగకుండా చూసుకున్నారు.

ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బండా ప్రకాశ్, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, సత్యవతిరాథోడ్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ టీ రాజయ్య, గండ్ర వెంకటరమణారెడ్డి, ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలతోపాటు ఇతర బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతి నిధులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. రాజవరంలోని ఇంటి నుంచి వ్యవసాయ క్షేత్రం వరకు సాగిన అంతిమయాత్రలో పల్లా, కడియంసహా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలువురు ప్రజాప్రతి నిధులు, నాయకులు, అభిమానులు, స్నేహితులు అధిక సంఖ్యలో పాల్గొని, పార్టీ సహచరుడికి తుది వీడ్కోలు పలికారు.

### నేడు పార్టీ కార్యాలయాల్లో నివాళి: కేటీఆర్

బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన పాగాల సంపత్‌రెడ్డి హఠాన్మరణం బాధాకరం అని కేటీఆర్ పేర్కొన్నారు. 14 ఏండ్లు కేసీఆర్ వెంట సైనికుడిలా పని చేశారని, ఆయన మరణం కార్యకర్తలను కలిచివేసిందని చెప్పారు. జిల్లా పార్టీ అధ్యక్షుడిగా సంపత్‌రెడ్డి క్రియాశీలకంగా పని చేశారని, పార్టీ ఏ కార్యక్రమం ఇచ్చినా నిబద్ధతతో పనిచేస్తూ విజయవం తం చేశారని గుర్తుచేశారు.

ప్రభావానికి దివిసీమ ప్రాంతం, అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని కోడూరు, అవనిగడ్డ, నాగాయలంక మండలాల్లోని రహదారులు జలమయమయ్యాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి ఈదురు గాలులకు వరి సాగుభూములు నేలకు ఒరిగి జలమయమయ్యాయి. చేతికొచ్చిన పంట దక్కకపోవటంతో పంట పొలాలను చూసి రైతాంగం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ప్రభావంతో రైతాంగం కుదేలయ్యారు. తుపాను ప్రభావం తో పూర్తిగా నీటి ముంపునకు గురియిన పంట



పొలాలు ను అధికారులు పరిశీలించి ఎకరాకు40వేల రూపాయలు నష్టం పరిహారం చెల్లించాలి, క్రాప్ ఇన్సూరెన్స్ వర్తింపజేయాలి ని రైతులు కోరుతున్నారు..

# చెన్నైని ముంచెత్తిన మిగ్‌జాం తీవ్రతుఫాను: 8 మంది మృతి

- ఎడతెరపి లేకుండా కురుస్తున్న వానలతో నీటమునిగిన చెన్నపట్నం

**చెన్నై డిసెంబర్ 5:** మిగ్‌జాం తీవ్రతుఫాను తమిళనాడు రాజధాని చెన్నైని ముంచెత్తింది. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వానలతో చెన్నపట్నం నీటమునిగింది. భారీ వర్షాల ధాటికి వరదలు పోటెత్తడంతో చాలా ప్రాంతాల్లో ఇండ్లలోకి నీరుచేరింది. లోతట్టు ప్రాంతాల్లో ఛాతీ వరకు నీళ్లు ప్రవహిస్తున్నాయి. చెంబరంబాక్కమ్‌లో కురిసిన భారీ వర్షాల వల్ల చాలా ప్రాంతాలు నదులు, సరస్సులను తలపిస్తున్నాయి. దీంతో ప్రజలు ఇండ్లపైకి చేరారు. కూవమ్ నది ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో నెర్కుంద్రమ్ ప్రాంతంలోని బ్రిడ్జిపై నుంచి నీరు ప్రవహిస్తున్నది. కాగా, మిగ్‌జాం తుఫాను వల్ల చెన్నైలో ఇప్పటివరకు మరణించినవారి సంఖ్య ఎనిమిదికి పెరిగిందని పోలీసులు తెలిపారు.తుఫాను ప్రభావంతో తమిళనాడులోని పది జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది. చెన్నై, తిరువల్లూరు, చెంగల్పట్టూ, కాంచీపురం, రాణిపేట్, వెళ్లూరు, తిరుపత్తూరు, తిరువన్నమళై, విళ్లుపురం, కన్యాకుమారి జిల్లాల్లో వర్షం కురుస్తుందని చెన్నైలోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం తెలిపింది.



### విద్యాసంస్థలకు సెలవు

2015నాటి తుఫాన్ విపత్తును గుర్తుకుతెస్తూ చెన్నైలో మిజ్‌జాం బీభత్సం సృష్టించింది. రోడ్డపై పెద్దయెత్తున వరద నీరు చేరడంతో రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. అనేక ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా, ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. తుఫాన్ ప్రభావిత జిల్లాల్లోని విద్యా సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలకు, బ్యాంకులకు మంగళవారం సెలవు ప్రకటించారు.

# ఇండియా కూటమి సమావేశం వాయిదా



**యదార్థవాది, న్యూఢిల్లీ, 5 డిసెంబర్ :** ఇండియా కూటమి సమావేశం వాయిదా పడింది. ఈనెల 6వ తేదీ బుధవారం ఈ సమావేశం జరగాల్సి ఉండగా, కీలక నేతలు అందుబాటులో లేకపోవడం వల్ల సమావేశం వాయిదా పడినట్టు కూటమి వర్గాలు తెలిపాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీపై పోరాటానికి భవిష్యత్ కార్యాచరణను ఈ సమావేశంలో చర్చించాలని భావించారు. అయితే సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సహా పలువురు కీలక నేతలు ముందస్తు షెడ్యూల్ కారణంగా హాజరుకావడం లేదు. దీంతో ఇండియా బ్లాక్ సమావేశాన్ని వాయిదా వేయాలనే నిర్ణయం తీసుకున్నారు.ముందస్తు షెడ్యూల్ ప్రకారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో ఇండియా ఎలయెన్స్ పార్లమెంటరీ పార్టీ నేతల సమావేశం 6వ తేదీన జరపాలని నిర్ణయించారు. దీని తర్వాత డిసెంబర్‌లోనే అందరికీ ఆమోదయోగ్యమైన తేదీలో విపక్ష పార్టీల అధ్యక్షులు, ఇండియన్ అలయెన్స్ అధినేతల సమావేశం ఏర్పాటుకు నిర్ణయించారు.

### సమాచారం లేదన్న ఎస్పీ, టీఎంసీ

కాగా, ఇండియా కూటమి సమావేశానికి తమ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ హాజరయ్యే ఆలోచన ఏదీ లేదని ఆ పార్టీ ప్రతినిధి రాజేంద్ర చౌదరి ప్రకటించారు. ప్రొఫెసర్ రామ్ గోపాల్ యాదవ్ కానీ, మరో నేత కానీ వెళ్లే అవకాశం ఉందన్నారు. నాలుగు రాష్ట్రాల ఫలితాలు వెలువడిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారా? అని అడిగినప్పుడు, ఇండియా కూటమి సమావేశం గురించి తమకు ముందస్తు సమాచారం లేదని ఆయన సమాధానమిచ్చారు. మరోవైపు, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సైతం తనకు డిసెంబర్ 6న కోల్‌కతాలో ముందస్తు కార్యక్రమాలు ఉన్నందున కూటమి సమావేశానికి హాజరుకాలేకపోతున్నట్టు చెప్పారు. తమకు ముందస్తు సమాచారం ఇచ్చి ఉంటే కోల్‌కతా సమావేశాన్ని మార్చుకునే ఉండేవాళ్లమని తెలిపారు.

### ఆసక్తి చూపని నితీష్

విపక్ష పార్టీల నేతలను స్వయంగా కలుసుకుని ఇండియా బ్లాక్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సైతం డిసెంబర్ 6వ తేదీ సమావేశానికి ఆసక్తి కనబరచడం లేదని తెలుస్తోంది.

కొత్తగా ఏర్పాటైన ఇండియా బ్లాక్‌కు కాంగ్రెస్ ప్రాధాన్యం ఇవ్వడం లేదని, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ బిజీగా ఉందని నితీష్ ఇటీవల విమర్శించారు.

# ప్రతిపక్ష నేత ఎవరు..?

**యదార్థవాది, హైదరాబాద్, 5 డిసెంబర్ :** తెలంగాణ ఎన్నికలు ముగిశాయి. పదేళ్ల తర్వాత కారు జోరుకు తెలంగాణ ప్రజలు బ్రేకు వేశారు. తెలంగాణ తెచ్చిన పార్టీగా బీఆర్ఎస్ పదేళ్లపాటు హవా చూపించగా... ఈ ఎన్నికల్లో తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ ను గుర్తించి ప్రజలు పట్టం కట్టారు. ఇక తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని తెలుస్తోంది. తెలంగాణ కాంగ్రెస్ శాసనసభా పక్ష నేతగా రేవంత్ రెడ్డి ఉండగా, అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ఎవరన్నది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 సీట్లతో అధికార పీఠం దక్కించుకోగా, బీఆర్ఎస్ 39 సీట్లకు పరిమితమై ప్రతిపక్ష హోదా దక్కించుకుంది. అయితే అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఎవరికి బీఆర్ఎస్ పట్టం కట్టనుందన్నది ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఈ ఎన్నికల్లో గజ్వేల్, కామారెడ్డి స్థానాల్లో పోటీ చేసి గజ్వేల్ నుంచి గెలుపొందగా, కామారెడ్డిలో ఓడిపోయారు. గజ్వేల్ లో కేసీఆర్ 45,031 ఓట్ల మెజార్టీతో విజయ సాధించారు. ఇక ఆ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ సిరిసిల్ల నుంచి పోటీ చేసి 29,687 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు సిద్దిపేట నుంచి 82,808 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ క్రమంలో అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఎవరు ఉంటారన్న అంశం ఇప్పుడు చర్చాంశనీయంగా మారింది.గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2004లో టీఆర్ఎస్ పార్టీ 26 స్థానాలు గెల్చుకుంది. కేసీఆర్ మాత్రం ఆ ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేశారు. దీంతో పార్టీ శాసనసభా పక్ష నేతగా జి.విజయరామారావు ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2009లో జరిగిన ఎన్నికల్లో గులాబీ పార్టీ పది స్థానాలల్లో గెలిచింది. అప్పుడు పార్టీ ఎల్పీ లీడర్ గా ఈటల రాజేందర్ ఎన్నికయ్యారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ ఘన విజయం సాధించి అధికార పీఠం దక్కించుకుంది. శాసన సభా పక్ష నేతగా కేసీఆర్ ఎన్నికై, ముఖ్యమంత్రిగా పదేళ్ల పాటు పాలన సాగించారు. అయితే ఇప్పుడు జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎల్పీ లీడర్‌గా, అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉండేందుకు అంగీకరిస్తారా..? లేదా.. పార్టీలో మిగతా సీనియర్లకు ఆ బాధ్యతలు అప్పగిస్తారా అన్న విషయంలో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఎన్నికల ఫలితాల అనంతరం డీలా పడ్డ బీఆర్ఎస్ నేతలంతా గప్ చుప్ గా ఉన్నారు. ఆ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు, కవిత మాత్రం ప్రజా తీర్పుకు అనుగుణంగా పని చేస్తామని ప్రకటించారు. కేసీఆర్ ప్రగతి భవన్‌ను ఖాళీ చేసి తన ఫాం హౌస్ కు వెళ్లిపోయారు. అయితే ఇవాళ గెలిచిన పార్టీ ఎమ్మెల్యేలతో, పోటీ చేసిన అభ్యర్థులతో కేటీర్ సమావేశమయి ఓటమిపై విశ్లేషణ, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. అయితే పార్టీ ఎల్పీ మీటింగ్ ఎప్పుడు జరుగుతుంది. ఎల్పీ లీడర్ ఎన్నికపై ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం లేదు. అయితే రేవంత్ రెడ్డి సీఎంగా, అసెంబ్లీ శాసన సభాపక్షనేతగా ఉండగా, పదేళ్ల పాటు సీఎంగా పని చేసిన కేసీఆర్ ఎల్పీ లీడర్‌గా ఉండే అవకాశం లేదని గులాబీ వర్గాలు చెబుతున్నాయి. అసెంబ్లీలో రేవంత్ ప్రతీకార చర్యలు చేపడితే తమ పార్టీ అధినేత అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తుంది కాబట్టి ఆ దిశగా పార్టీ అధినేత నిర్ణయాలు ఉండవని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి.పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న కేటీఆర్ కే శాసన సభా పక్ష నేత బాధ్యతలు అప్పగించవచ్చన్న ఊహాగా నాలు గులాబీ పార్టీలో మొదలయ్యాయి. ఎన్నికల్లో పార్టీ నేతల అభ్యర్థుల కోసం 70 రోడ్ షోలు, 30 బహిరంగ సభల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ క్రమంలో అసెంబ్లీలో ఎమ్మెల్యేలను నడిపిండే బాధ్యతను కేసీఆర్ కేటీఆర్ కే అప్పగిస్తారని గులాబీ పార్టీ నేతలు చెబుతున్నారు. రానున్న రోజుల్లో పార్టీ పటిష్టం చేయడంతో పాటు, పార్టీలో తన వారసుడిగా కేటీఆర్ స్థానం మరింత బలోపేతం చేసే వ్యూహంలో భాగంగా కేసీఆర్ నిర్ణయం ఉండవచ్చుని, అందులో భాగంగా బీఆర్ఎస్ ఎల్పీ బాధ్యతలు కట్టబెట్టవచ్చుని చెబుతున్నారు. అయితే కేటీఆర్ కు పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ గాను, శాసన సభలో ఫ్లోర్ లీడర్ వంటి రెండు కీలక బాధ్యతలు అప్పగిస్తే, ఒకే వ్యక్తికి రెండు పదవులు ఇవ్వడం విమర్శలకు తావిస్తుందేమోనన్న చర్చ జరుగు తోంది.



**యదార్థవాది,ఖమ్మం, 5 డిసెంబర్ :** మిగ్‌జాం తుఫాను ప్రభావంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. సత్తుపల్లిలో కురుస్తున్న వర్షానికి జేవీఆర్‌ఓసీలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. భద్రాచాలం, అశ్వారావుపేట, నేలకొండపల్లి, ఇల్లందు, అన్నపురెడ్డిపల్లి, కల్లూరు, ఆళ్లపల్లి, సత్తుపల్లి, దమ్మపేట, కూసుమంచి, కారేపల్లి మండలాలతోపాటు పాల్వంచ, తిరుమలాయపాలెంలో జోరుగా వర్షం కురుస్తున్నది. మిగ్‌జాం తుఫాను కోస్తాంధ్ర తీరానికి సమాంతరంగానే కదులుతున్నదని వాతావరణ శాఖ తెలిపింది. తుఫానులో కొంతభాగం సముద్రంలో, మరికొంతభాగం భూమిపై ఉన్నట్లు ఐఎండీ వెల్లడించింది. తీరానికి అత్యంత దగ్గరగా తీవ్ర తుఫాను కదులుతున్నదని, తుఫాను కేంద్రంలోని మేఘాలు భూభాగంపై ఉన్నట్లు పేర్కొంది. గడిచిన 6 గంటలుగా గంటకు 7 కిలోమీటర్ల వేగంతో ఉత్తర దిశగా తీవ్ర తుఫాను కదులుతున్నదని చెప్పింది. కావలి తీరానికి 40 కిలోమీటర్లు, బాపట్లకు 80 కిలోమీటర్ల దూరంలో తీవ్రతుఫాను కేంద్రీకృతమై ఉన్నదని తెలిపింది. ప్రస్తుతం తీరప్రాంతంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయని ప్రకటించింది.

# నాగార్జున్‌సాగర్‌పై ఈనెల 8న కేంద్రం సమావేశం



**యదార్థవాది, న్యూఢిల్లీ, 5 డిసెంబర్ :** నాగార్జునసాగర్‌పై ఈ నెల 8న కేంద్రం సమావేశం జరుగనుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు ఈ సమావేశానికి హాజరుకావాలని కేంద్ర జలవనరుల శాఖ ఆదేశాలు జారీ చేసింది.

ఢిల్లీలో జరుగనున్న సమా వేశానికి ఫిజికల్‌గా హాజరుకావాలని కేంద్ర జలవనరుల శాఖ ఆదేశించింది. అయితే తొలుత 6న సమావేశం ఉంటుందని లేఖలో చెప్పినప్పటికీ తుఫాను కారణంగా ఈ భేటీని 8కి వాయి దా వేసినట్టు కేంద్ర జలవనరుల శాఖ సమాచారం ఇచ్చింది.

# రైతులకు భూసారం, భూసార పరీక్షల ఆవశ్యకత పై అవగాహన

### వ్యవసాయ అధికారి, నాగార్జున రెడ్డి



**యదార్థవాది, నాగర్ కర్నూల్, 5 డిసెంబర్ :** వ్యవసాయ శాఖ-లింగాల రైతు వేదికలో నేడు ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవంలో భాగంగా రైతులకు భూసారం, భూసార పరీక్షల ఆవశ్యకత పై అవగాహన వ్యవసాయ అధికారి,నాగార్జున రెడ్డి కల్పించడమైనది.

### భూసంరక్షణపై దృష్టి:

ఏటా జనాభా పెరుగుతోంది. ఈ క్రమంలోనే పారిశ్రామిక రంగం, నాగరికత, నగరీకరణ పెరుగుతోంది. కానీ అదే నిష్పత్తిలో నేల పెరగడం లేదు. దేశంలో 70 శాతం మంది ప్రజలు నేలను నమ్మకునే జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో జనాభా అవసరాలకు అనుగుణంగా పంట ఉత్పత్తులను పెంచే క్రమంలో విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడడం వల్ల నేల ఆరోగ్యం క్షీణిస్తోంది. పర్యావరణంలో సమతుల్యత దెబ్బతిని పంటలు పండడం కష్టమైంది. పెట్టుబడులు పెరిగి రైతులు నష్టాల పాలవుతున్నారు. ప్రజారోగ్యానికీ విఘాతం కలుగుతోంది. దీంతో భూ సంరక్షణ చర్యలు అనివార్యమయ్యాయి.

### భూసార పరీక్షల ద్వారా సమతుల్యత

భూసంరక్షణలో భాగంగా ప్రతి రైతూ కనీసం మూడేళ్లకోసారి మట్టి పరీక్షలు చేయించుకోవాలి. ప్రకృతి వరప్రసాదమైన నేలలో సహజంగానే కొన్ని పోషకాలు ఉంటాయన్నారు. ఇటీవల నేల ఆరోగ్యం దెబ్బతినే పరిస్థితి ఉండడంతో భూసార పరీక్షల ద్వారా నేలలో ఉండే పోషకాలు తెలుసుకుని... అవసరమైన పోషకాలు సమపాళ్లలో అందించాలని సూచిస్తున్నారు. దీని వల్ల భూసారం పెరిగి పంట దిగుబడులు పెరుగుతాయన్నారు. రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని గణనీయంగా తగ్గించి వాటి స్థానంలో వర్మీకంపోస్టు, పశువులు, గొర్రెలు, మేకలు, కోళు, పందుల ఎరువు లాంటి సేంద్రియ పోషకాలు వినియోగించడం అత్యంత శ్రేయస్కరమని సూచించారు. భూసంరక్షణ చర్యలు చేపట్టి భావి తరాలకు బంగారు భూమిని బహుమతిగా అందించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని విజ్ఞప్తి. ఈ కార్యక్రమంలో ఏ ఈఓ సురేంద్ర రెడ్డి. రైతులు తదితరులు పాల్గొన్నారు.



ర్టులో చుక్కెదురైంది. అన్నాడీఎంకే పార్టీకి తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా తనను కొనసాగించాలని ఆమె పెట్టుకున్న అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. జస్టిస్ ఆర్ సుబ్రమణియన్, ఎన్. సెంథిల్‌కుమార్‌లతో కూడిన ధర్మా సనం ఇవాళ ఆ కేసులో తీర్పును ఇచ్చింది. 2022లో శశికళ దాఖలు చేసిన మూడు అప్పీల్స్‌ను బెంచ్ తిరస్కరించింది. మాజీ సీఎం జయల లిత మృతి తర్వాత 2016, డిసెంబర్ 29వ తేదీన అన్నాడీఎంకే పార్టీ జనరల్ సెక్రటరీగా శశికళను నియమించారు. ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో ఆమెను తొలగించారు. అయితే ఆ పోస్టులో తననే ప్రకటించాలని ఆమె పెట్టుకున్న అభ్యర్థనను కోర్టు కొట్టిపారేసింది.

## అరుణ ప్రాజెక్ట్ నాలుగు గేట్లను ఎత్తివేసిన అధికారులు

**యదార్థవాది, చిత్తూరు, 5 డిసెంబర్ :** ఉమ్మడి చిత్తూరు జిల్లా, పిచ్చాటూరులోని అరుణ ప్రాజెక్టు పూర్తిగా నిండిపోవడంతో అధికారులు నాలుగు గేట్లను మూడు అడుగులు ఎత్తి నీటిని వదిలారు. చిత్తూరు జిల్లా, నగిరి నియోజకవర్గం, నగిరి ప్రాంతంలో వర్షానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడికక్కడ వాగులు, వంకలు పొంగి పోర్లడంతో గ్రామాల రహదారులు మూసుకుపోయాయి. గ్రామస్థులు ఇక్కట్లకు గురౌతున్నారు. కరెంట్ స్థంబాలన్నీ నేలకొంగడంతో రెండు రోజులుగా విధ్యుత్ సరఫరా లేకుండా పోయింది. వరదలు జలకలతో ఊగిసలాడుతున్న చెరువులు నిండిపోయింది.

## మిచ్చాంగ్ తుఫాన్ ప్రభావంతో కడప జిల్లాలో భారీ వర్షాలు

**యదార్థవాది, కడప, 5 డిసెంబర్ :** కడప నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. ఆర్టీసీ బస్టాండ్, కృష్ణా సర్కిల్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, మృత్యుంజయ కుంట, అప్సర థియేటర్ రోడ్డు, ఆర్టీసీ రీజినల్ కార్యాలయం రోడ్ తదితరు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, కోడూరు, రాయచోటి ప్రాంతాల్లో ఉద్యానవన పంటలకు భారీ నష్టం. కడప, బద్వేలు, రాజంపేట, కోడూరు, పులివెందుల మైదుకూరు తదిత ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి.

## నాకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

### పశ్చిమ శాసనసభ్యులు నాయిని



**యదార్థవాది, హనుమకొండ, 5 డిసెంబర్:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి నియోజకవర్గ శాసనసభ్యునిగా నన్ను గెలిపించినందుకు మీకు రుణపడి ఉంటానని, నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, నా గెలుపుకోసం, పార్టీకోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ చేసారు.అతిత్వరలో నియోజకవర్గంలో ప్రతి ఒక ఓటర్ ను కలిసి కృతజ్ఞతలు తెలియ చేస్తానని అన్నారు.

## తుఫాను బాధితులకు భోజనం పెట్టలేరా?

(మొదటి పేజీ తరువాయి భాగం)

బాధిత గ్రామాలకు చెందిన కొందరు ప్రజలతో చంద్రబాబు ఫోన్ లో మాట్లాడారు. ప్రభుత్వ సాయంపై ఆరా తీశారు. తమకు కనీసం భోజనం కూడా పెట్టేలేదని...ప్రభుత్వ స్పందన సరిగా లేదని వివిధ ప్రాంతాల్లోని ప్రజలు చంద్రబాబుకు చెప్పారు. తుఫాను ప్రభావంపై దాదాపు 12 వేల మంది పార్టీ నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో పరిస్థితులపై నాయకులతో మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో ఉన్న నాయకుల ద్వారా పలు గ్రామాల ప్రజలతో మాట్లాడారు. వారి బాగోగులు తెలుసుకున్నారు. ప్రభుత్వం సాయం కోసం ఎదురు చూడకుండా....పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధిత ప్రజలకు అండగా ఉండాలి అని సూచించారు. వెంటనే భోజనం, తాగునీరు అందేలా చూడాలని నేతలకు చెప్పారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా తెలుగు దేశం పార్టీ ప్రజల కోసం పని చేస్తుందని....ఈ కష్ట సమయంలో చేతనైన సాయం ద్వారా ప్రజలకు అండగా నిలవాలని అన్నారు. ఈ ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నా....చేతలు గడప దాటడం లేదని చంద్రబాబు విమర్శించారు. దీనికి క్షేత్ర స్థాయి పరిస్థితులే నిదర్శనం అని మండిపడ్డారు.

## ఆపద కాలం... ఆపన్న హస్తం అందించండి

(మొదటి పేజీ తరువాయి భాగం)

ప్రజలు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ వరద ప్రాంతాల్లో గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ విపత్తు వచ్చినా, టిడిపి అధికారంలో ఉన్నా, లేకున్నా మానవతాదృక్పథంలో సహాయం చేసే తెలుగుదేశం శ్రేణులు తుఫాన్ సహాయకచర్యలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఓ వైపు వర్షం-మరోవైపు తీవ్రమైన గాలులు ఉన్న నేపథ్యంలో అన్నిజాగ్రత్తలు తీసుకుని వరద బాధితులకు ఆహారం, ఇతరత్రా సాయం అందించాలని టిడిపి కేడర్‌కి సూచించారు.

అవమానాలు.. అడ్డంకులు.. ఎదుర్కొంటూ కాంగ్రెస్ విజయానికి తీవ్రంగా కృషి చేశారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ను ప్రజలు అక్కున చేర్చుకున్నారు ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతో.. ఒక దశలో కేసీఆర్ ను ప్రజలు ఎప్పటికీ ఆదరిస్తారని అనుకున్నారు. కానీ ఈ తరుణంలో రేవంత్ రెడ్డి తనదైన రాజకీయ వ్యూహంతో కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి లోకి తీసుకురావడమే కాకుండా ఆయన ప్రజల మనసును దోచుకున్నారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి గురించి ఆయన పర్సనల్ జీవితం గురించి చర్చ సాగుతోంది. ముఖ్యంగా ఆయన లవ్ స్టోరీ పై ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. రేవంత్ రెడ్డి చిన్న వయసులోనే రాజకీయాల్లోకి వచ్చారు.ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్న రోజుల్లో ఏబీవీపీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ఈ సమయంలో గీతారెడ్డి అనే అమ్మాయి పై రేవంత్ రెడ్డి మనసు ఆకర్షించింది. ఈ క్రమంలో ఆమెకు రేవంత్ రెడ్డి ప్రపోజ్ చేశాడు. అయితే ఏబీవీపీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం చూసి ఆయనను గీతారెడ్డి సైతం ఇష్టపడింది. కానీ వీరి పెళ్లికి ఇంట్లో వాళ్ళు ఒప్పుకోలేదు. పైగా రేవంత్ రెడ్డి పై రాజకీయ ఒత్తిడి తీవ్రంగా పడింది.ఎందుకంటే గీతారెడ్డి ఎవరో కాదు. కాంగ్రెస్ దివంగత నాయకుడు జైపాల్ రెడ్డి సోదరుని కూతురు. రేవంత్ రెడ్డి, గీతారెడ్డి లా ప్రేమ విషయం తెలిశాక గీతారెడ్డి వాళ్ళ నాన్న ఈ విషయాన్ని జైపాల్ రెడ్డితో



చెప్పారు. దీంతో జైపాల్ రెడ్డి నుంచి రేవంత్ రెడ్డికి పిలుపు వచ్చింది. అయితే ఏమాత్రం బెదరకుండా రేవంత్ రెడ్డి జైపాల్ రెడ్డి కి తమ ప్రేమ గురించి వివరించారు. రేవంత్ రెడ్డి ధైర్యాన్ని చూసి జైపాల్ రెడ్డి సైతం ఫిదా అయ్యారు. పైగా ఇద్దరిదీ సేమ్ క్యాస్ట్ కావడంతో వీరి పెళ్లికి ఒకే చెప్పారు.అలా రేవంత్ రెడ్డి రాజకీయాల్లోనే కాకుండా లవ్ స్టోరీ లోను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని విజయం సాధించారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాబోతుండటంతో ఆయన లవ్ స్టోరీ పై ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.

## పనిచేసే ప్రభుత్వాన్ని కోల్పోయాం..

- కేసీఆర్, కేటీఆర్కు అండగా ఉందాం..
- తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చి, అభివృద్ధి చేసింది కేసీఆరే
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కు మద్దతుగా
- సోషల్ మీడియాల్లో నెటిజన్ల ట్వీట్లు

**యదార్థవాది, హైదరాబాద్, 5 డిసెంబర్ :** బీఆర్ఎస్ ఓటమితో తెలంగాణ పనిచేసే మంచి ప్రభుత్వాన్ని కోల్పోయిందని నెటిజన్లు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజాతీర్పును శిరసావహిస్తూనే.. బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్రావుకు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావుతోపాటు పార్టీకి వెన్నంటి ఉంటామని పేర్కొంటున్నారు. ఈ మేరకు సోషల్మీడియాల్లో పోస్టులతో హోరెత్తిస్తున్నారు. ఆరునూరైనా గులాబీ జెండా విడిచేది లేదని బీఆర్ఎస్ అభిమానులు తేల్చి చెప్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో చావునోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ అధినేతతోపాటు వర్కింగ్ ప్రెసిడెంట్కు అండగా ఉండాల్సిన బాధ్యత, సమయం ఆసన్నమైందంటూ నెటిజన్లు ట్వీట్లు చేస్తున్నారు.

### కలలో కూడా ఊహించలేదు

'తెలంగాణను నిజంగా ప్రేమించే నాలాంటి వారెందరో కలలో కూడా ఊహించని ఈ చేదు నిజాన్ని జీర్ణించుకోవడం చాలా కష్టంగా ఉంది' అని ఓ నెటిజన్ ట్వీట్ చేశాడు. కేసీఆర్కు వెన్నుదన్నుగా నిలుద్దాం అని రాసుకొచ్చాడు. 'ప్రజా తీర్పును హుందాగా గౌరవిస్తున్నారు. బాధపడకండి.. మనం తెలంగాణ రాష్ట్ర బాగు కోసం ఎప్పటికీ పోరాడుతూనే ఉందాం. పోరాటాలు, ఉద్యమాలు మనకేం కొత్త కాదు' అని ఓ నెటిజన్ కేసీఆర్కు మద్దతుగా నిలిచాడు. 'నేటి ఓటమి.. రేపటి గెలుపు.. ఓడిపోయింది అభ్యర్థులే.. అభ్యర్థుల ధైర్యం ఏమాత్రం కాదు..' అని ఓ యువతి పోస్టు పెట్టింది. 'నిరంతరం శ్రమతో.. నూతన ఆలోచనలతో నా తెలంగాణ కోటి రతనాల వీణ అని చెప్పుకునే స్థితిలో నిలబెట్టిన నేతకు అండగా ఉండాలి' అని ఓ నెటిజన్ ట్వీట్ చేశాడు. 'ప్రాణమున్నంత వరకూ గులాబీ జెండా వదిలేదే లేదు. మీరు మీ శాయశక్తులా పోరాడిన తీరు అమోఘం.. నేను చాలా దగ్గరగా మిమ్మల్ని అనుసరించాను.. మీ పనితనం గ్రేట్' అంటూ మరొకరు ట్వీట్ చేశారు. 'గెలుపోటములు సహజమే అయినా.. ఉద్యమ నాయకులు కేసీఆర్, కేటీఆర్కు అండగా ఉండాల్సిన సమయమిది' అని ఒకరు పోస్ట్ పెట్టి మద్దతుగా నిలిచారు.

### దేశంలోనే అత్యుత్తమ ఐటీ మినిస్టర్ను మిస్ అవుతున్నం

రాజకీయాలకతీతంగా చూస్తే భారతదేశంలోనే ఇప్పటివరకూ ఉన్న అత్యుత్తమ ఐటీ మినిస్టర్లలో ఒకరైన కేటీఆర్ను కోల్పోయామని దేశాయ్ అనే నెటిజన్ ట్వీట్ చేశారు. 'కేటీఆర్గారూ..ఇండియాలోనే ఉత్తమమైన ఐటీ మినిస్టర్ సార్ మీరు. మినిస్టర్ల గురించి మాట్లాడాల్సి వస్తే మొదట మీ పేరే వస్తుంది' అని అన్వేష్ కొండపల్లి అనే యూజర్ పోస్ట్ పెట్టారు. 'ప్రజా తీర్పును గౌరవిద్దాం.. కానీ ఐటీ మంత్రిగా మిమ్మల్ని తప్ప ఎవరినీ ఊహించుకోలేను. 5 ఏండ్లు మీ వాయిస్ మిస్ అవుతున్నది. మళ్లీ గొప్ప శక్తితో తిరిగి రండి' అంటూ శ్రీ అక్కి అనే నెటిజన్ కేటీఆర్కు మద్దతుగా ట్వీట్ చేశారు. నెటిజన్లందరూ ఐటీ మినిస్టర్ హ్యాష్ట్యాగ్లతో కేటీఆర్కు మద్దతుగా ట్వీట్లు, పోస్టుల వర్షం కురిపించారు.

## తెరాసను ఓడించిన ప్రజలకు అభినందనలు

### మందకృష్ణ మాదిగ

**యదార్థవాది, హైదరాబాద్, 5 డిసెంబర్ :** తెలంగాణ ఎన్నికల్లో నియంతృత్వ, అహంకార, కుటుంబ బీఆర్ఎస్ ను ముక్తకంఠంతో ఓడించారు. తెలంగాణ లో ప్రజాస్వామ్యం ఊపిరి పోసుకున్నదని ఎమ్మార్పీఎస్అధినేత మంద కృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం అయన మీడియాతో మాట్లాడారు. తెరాస ను ఓడించిన ప్రజలకు అభినందనలు. ఎన్నికలలో మాదిగ లు వర్గీకరణ, కేసీఆర్ పాలనలో అణిచివేత, సామాజిక న్యాయం ను బతికించడం కోసం మాదిగలు ఓటు ను వినియోగించుకున్నారు. బీఆరెస్ ను ఓడించే ప్రయత్నం లో కాంగ్రెస్ కు ప్రజలు పట్టం కట్టారు. ప్రజాస్వామ్యన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పరిరక్షించాలని కోరుతున్నామని అయన అన్నారు.

బీఆర్ఎస్ కి కాంగ్రెస్ మధ్య 2% ఓట్లు మాత్రమే.. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజాస్వామ్య పరిరక్షణ కు కట్టుబడి పాలన చేయాలి. కేసీఆర్ తొమ్మిది సంవత్సరాలుగా ఒక మాదిగ కు కూడా అవకాశం ఇవ్వలేదు, ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టారని అందుకే బీఆర్ఎస్ కి ఓటు వేయొద్దని ప్రతి సభలో చెప్పుకుంటూ వచ్చాము. జాతీయ పార్టీ బీజేపీ వైపు మద్దతు ఇవ్వడానికి మా మాదిగల భవిష్యత్ దృష్టా నిర్ణయం తీసుకున్నాం. యూపీయే ప్రభుత్వం వర్గీకరణ విషయం లో మోసం చేసింది... ప్రతి పక్షము లో ఉంది కూడా కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయలేదు... సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ మాదిగలకు సీట్లు తగ్గించి ఇచ్చింది. కాంగ్రెస్ మాల లను అక్కున చేర్చుకుంటాది. కేంద్రంలో మోడీ ప్రభుత్వం మమ్ములను అక్కున చేర్చుకుంది. మోడీ ప్రభుత్వం ద్వారానే వర్గీకరణ జరుగుతాది అనే నమ్మకం మాకు ఉన్నది... అందుకే బీజేపీ కి మద్దతు ఇచ్చామని అన్నారు. బీజేపీ అభ్యర్థులకు స్టేట్మెంట్ కె పరిమితం కాకుండా జెండాలు పట్టుకొని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ప్రచారం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ బ మధ్య లోపాయికర ఒప్పందం ఉంది అని ప్రజలు విశ్వసించారు. బండి సంజయ్ ను అధ్యక్ష పదవి నుండి తొలగించడం, లిక్కర్ కేసు లో కవిత ను అరెస్ట్ చేయకపోవడం అనే అంశాల వల్ల లోపాయికార ఒప్పందం అని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్లిందని అయన అన్నారు.

## ఏపీపై కాంగ్రెస్ దృష్టి...

**యదార్థవాది, విజయవాడ, 5 డిసెంబర్ :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఇక ఏపీ పై ఫోకస్ పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఇందుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇక్కడ వైసిపికి ఓటమి ఎదురైతే నే కాంగ్రెస్ పార్టీ బలోపేతమయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం వైసీపీలో ఉన్న నాయకులు, క్యాడర్ అంతా కాంగ్రెస్ పార్టీదే. కానీ సంతృప్తికర స్థాయిలో నేతలతో పాటు క్యాడర్ లేదు. ఒకవేళ ఏపీలో వైసీపీ ఓడిపోతే.. కాంగ్రెస్ ఆటోమేటిక్ గా బలోపేతం అవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పదవులు అనుభవించిన వారు ఉన్నారు. 2014లో రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీ ప్రజాగ్రహానికి గురైంది. కాంగ్రెస్ పార్టీకి ఏపీలో ఆదరణ లేకపోయింది. దీంతో నాయకులు వైసిపి బాట పట్టారు. కానీ అక్కడకు వెళ్లిన వారు ఏమంత సంతృప్తికరంగా లేరు. బొత్స సత్యనారాయణలాంటి నాయకుడు 2019 ఎన్నికలకు ముందు ఆ పార్టీలో జాయిన్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని ఆశించి.. ఆయన వైసీపీలో ఆలస్యంగా చేరారు. ఇప్పుడున్న సీనియర్లకు జగన్ అంటే మింగుడు పడడం లేదు. కానీ ప్రత్యామ్నాయంగా వేరే అవకాశం లేదు. అదే కాంగ్రెస్ పార్టీ బలోపేతం అయితే మాత్రం వైసీపీలో కీలక నేతలు యూటర్న్ తీసుకునే అవకాశం ఉంది.ఇక కాంగ్రెస్ అధినాయకత్వం ఫోకస్ ఏపీ పై పెట్టనున్నట్లు సమాచారం. ఇప్పటికే రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరతారని ప్రచారం జరిగింది. పార్టీ హై కమాండ్ తో నేరుగా ఆమె చర్చలు జరిపారు. కానీ ఎందుకో ఆమె కాంగ్రెస్ లో చేరకుండా.. ఎన్నికల్లో బాహాటంగా మద్దతు ప్రకటించారు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ అక్కడ విజయం సాధించడంతో షర్మిల ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది చూడాలి. ఆమె కాంగ్రెస్లో చేరితే ఏపీ బాధ్యతలు అప్పగించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అదే జరిగితే ఏపీలో చాప కింద నీరులా కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవ్వడం ఖాయమని టాక్ నడుస్తోంది.

వచ్చే ఎన్నికల్లో వైసిపి ఓటమి చవిచూస్తే.. ఆ పార్టీలోనే అసంతృప్త నాయకులు, సీనియర్లు సొంత పార్టీలోకి క్యూ కట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ జాబితాలో కొందరు మంత్రులు కూడా ఉండడం విశేషం. ప్రస్తుతం జగన్ చర్యలతో కొందరు నాయకులు అసంతృప్తిగా ఉన్నారు. వారంతా ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారు. వైసీపీలో ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో సగానికి పైగా.. పూర్వాశ్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే. కాంగ్రెస్ భావజాలంతో ఉన్నవారే. అందుకే ఏపీలో వైసీపీ ఓడిన మరుక్షణం వారంతా మాతృ పార్టీకి టర్న్ అయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అందుకే ఇప్పటినుంచి పార్టీని గాడిలో పెడితే.. 2024 ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ బలపడడం ఖాయమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



**యదార్థవాది, కమాన్ పూర్, 5 డిసెంబర్ :** మంథని ఎమ్మెల్యేగా దుద్దిల్ల శ్రీధర్ బాబు గెలుపులో ప్రధాన పాత్ర వహించిన సింగరేణి కార్మికులకు ఐఎన్టీయూసీ నాయకులు ఉయ్యాల కుమార్ బీసీ సెల్ అధ్యక్షుడు బండారి సాధారణంగా ధన్యవాదాలు తెలిపారు. సింగరేణి సంస్థ ఆర్జీటు ఓసిపి టు సింగరేణి కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులు ఓసి పెట్టు బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు సీట్లు తినిపించి ధన్యవాదాలు తెలిపారు. శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి హోదాలో మంథని నియోజకవర్గంలో అడుగు పెట్టాలని కోరారు. శ్రీధర్ బాబు తోనే మంథని నియోజక వర్గం అభివృద్ధి చెందిందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి రాజేందర్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు రత్నం రాయసం పులి శ్రీనివాస్ అక్కపాక వెంకటి అద్దూరి ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 6, 7 తేదీల్లో టీఎస్‌పీఎస్సీ పరీక్ష

**యదార్థవాది, హైదరాబాద్, 5 డిసెంబర్ :** జనవరి 6, 7 తేదీల్లో పరీక్షను నిర్వహిస్తామని టీఎస్‌పీఎస్సీ తెలిపింది.ఈ నేపథ్యంలో పరీక్ష నిర్వహణ, వసతులు, నిబంధనలు తదితర అంశాలపై 33 జిల్లా కలెక్టర్లకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితారామచంద్రన్ పలు సూచనలు చేశా రు. ఇంతకుముందు గుర్తించిన పరీక్ష కేంద్రాల్లోనే పరీక్షలు జరుగుతాయని, అందులో మార్పులు, చేర్పులుంటే తమకు తెలియజేయాలని సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్ గదిలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఉండాలని, అక్కడే కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ తెరిచి పంపిణీ చేయాలని, ఓఎంఆర్ షీట్లు లెక్కించడం, ప్యాక్ చేయడం, సీల్ వేయడం వంటివన్నీ జరగాలని వివరించారు. పరీక్ష కేంద్రాలను ఈ నెల 7లోగా ఫైనల్ చేసి, టీఎస్‌పీఎస్సీకి నివేదించాలని ఆదేశించారు. గ్రూప్-2 పరీక్షను ఈ ఏడాది ఆగస్టు 29, 30న నిర్వహించాల్సి ఉన్నది. అభ్యర్థుల కోరిక మేర కు పరీక్షను కమిషన్ వాయిదా వేసి, నవంబర్ 2, 3 తేదీల్లో నిర్వహించనున్నట్టు ప్రకటించింది. అయితే, అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రావడంతో మరోసారి వాయిదా పడిన్ విషయం తెలిసిందే.

## ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు రెడ్ అలర్ట్



**యదార్థవాది, హైదరాబాద్, 5 డిసెంబర్ :** మిగ్‌జాం తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోని ఈశాన్య జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు మెరుపులు, బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతుందని వెల్లడించింది. ఈనేపథ్యంలో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేసింది. ఈ జిల్లాల్లో అతిభారీ వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఇక మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. కరీంనగర్, పెద్దపల్లి, నల్లగొండ, జనగాం, యాదాద్రి భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, నాగర్ కర్నూల్, మేడ్చల్, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, గద్వాల, హైదరాబాద్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీచేసింది. అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని ప్రజలకు సూచించింది. ఎత్తయిన ప్రదేశాలు, చెట్ల కింద ఉండొద్దని హెచ్చరించింది.

రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులను అప్రమత్తం చేసింది.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం, భద్రాద్రి, ములుగు, హనుమకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. నేడు, రేపు భారీ వర్షం కురుస్తుందన్న హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భద్రాద్రి, ములుగు జిల్లాలకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పంపిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే నిండిన చెరువులకు గండ్లు పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాల వద్ద జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## లారీ ఢీకొని ఇద్దరు మృతి

**యదార్థవాది, మేడ్చల్, 5 డిసెంబర్ :** రాచకొండ కమిషనరేట్ కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందారు. కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు బలయ్యారు.. చీర్యాల గ్రామ పరిధిలో లారీ, ర్ ఎదురుగా వస్తున్న బైక్ ను ఢీ కొట్టడంతో బైక్ పై ఉన్న కోటయ్య (37), త్రినాథ్ (48) లు ఇద్దరు అక్కడిక్కడే మృతి చెందారు. మృతులు చిర్యాల గ్రామానికి చెందిన వారు గా గుర్తించారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# సౌత్‌లో రష్మిక మందన్న మాత్రమే మరీ ఇంత...!



నేషనల్ క్రష్ రష్మిక మందన్న జోరు కంటిన్యూ అవుతోంది. బాలీవుడ్ లో ఇప్పటికే చేసిన సినిమాలు నిరాశ పరిచినా కూడా తాజాగా వచ్చిన యానిమల్ సినిమా తో అక్కడి ప్రేక్షకులను అలరించింది. నేషనల్ క్రష్ రష్మిక మందన్న జోరు కంటిన్యూ అవుతోంది. బాలీవుడ్ లో ఇప్పటికే చేసిన సినిమాలు నిరాశ పరిచినా కూడా తాజాగా వచ్చిన యానిమల్ సినిమా తో అక్కడి ప్రేక్షకులను అలరించింది. ఇంతకు ముందు వచ్చిన హిందీ సినిమాలతో ఆశించిన స్థాయి విజయాలను సొంతం చేసుకోలేక పోయిన రష్మిక కి యానిమల్ సినిమా బాలీవుడ్ లో రాణించేందుకు బూస్ట్ గా నిలిచింది అనడంలో సందేహం లేదు.

రష్మిక కి నేషనల్ క్రష్ అనే ట్యాగ్ ను అభిమానులు ఇచ్చారు.. ఆ ట్యాగ్ కి ఏమాత్రం తగ్గకుండా పాన్ ఇండియా రేంజ్ లో హిందీ, తెలుగు, తమిళ ఇతర భాషల్లో కూడా ఈ అమ్మడి సినిమాల జోరు కంటిన్యూ అవుతోంది. తాజాగా రష్మిక మందన్న గర్ల్ ఫ్రెండ్ అనే సినిమా ను కమిట్ అయింది, ఆ సినిమా పూజా కార్యక్రమాలు కూడా ఇటీవల జరిగాయి.

నిన్న మొన్నటి వరకు యానిమల్ సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో హీరోతో సమానంగా చాలా యాక్టివ్ గా పార్టిసిపేట్ చేసిన రష్మిక చిన్న బ్రేక్ తీసుకుంటుందని అంతా అనుకున్నారు. కానీ ఏమాత్రం బ్రేక్ లేకుండా నేటి నుంచి గర్ల్ ఫ్రెండ్ సినిమా షూటింగ్ కోసం కొత్త సెట్స్ లో జాయిన్ అయింది. 20 రోజుల పాటు ఈ షెడ్యూల్ ఉంటుందట. ఈ గ్యాప్ లో విజయ్ దేవరకొండ కోసం 'ఫ్యామిలీ స్టార్' సినిమా లో చిన్న గెస్ట్ అప్పియరెన్స్ కూడా ఇచ్చిందట. మొత్తానికి ఇంత బిజీగా సౌత్ సినీ ఇండస్ట్రీలో కేవలం రష్మిక మందన్న మాత్రమే ఉండి ఉంటుంది. శ్రీలీల కూడా బిజీగా ఉంది కానీ.. ఆమె తెలుగు సినిమాల్లో మాత్రమే వరుసగా నటిస్తూ ఉంది. రష్మిక మాత్రం ఆ భాష.. ఈ భాష అనే తేడా లేకుండా అన్ని భాషల సినిమాల్లో కూడా నటిస్తూ సందడి చేస్తోంది. ఆకట్టుకునే అందంతో పాటు, నటన విషయంలో విమర్శకులను సైతం మెప్పించగల ప్రతిభ ఈ అమ్మడి సొంతం. అందుకే ఇంత బిజీగా రష్మిక మందన్నా దూసుకు పోతుంది.

# పాన్ ఇండియా హీరోతో సాయి పల్లవి.. నిజమైతే జాక్ పాట్



సాయి పల్లవి కావాలని గ్యాప్ ఇచ్చిందా లేదంటే ఆమెకు నచ్చని ఆఫర్లు ఎక్కువగా వస్తున్నాయా అని ఫ్యాన్స్ లో కొంత సందేహాలు వస్తున్నాయి. మంచి నటిగా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు అందుకున్న సాయి పల్లవి ఎలాంటి పాత్ర చేసిన కూడా సినిమాలో దాదాపు హీరోలను డామినేట్ చేసే విధంగా కనిపిస్తూ ఉంటుంది. ఇక ఆమె సౌత్ ఇండస్ట్రీలో మొదట్లో అయితే వరుస సక్సెస్ లతో చాలా బిజీగా కనిపించింది. కానీ ఇప్పుడు మాత్రం చేతిలో పెద్దగా సినిమాలు ఏమీ లేవు.

సాయి పల్లవి కావాలని గ్యాప్ ఇచ్చిందా లేదంటే ఆమెకు నచ్చని ఆఫర్లు ఎక్కువగా వస్తున్నాయా అని ఫ్యాన్స్ లో కొంత సందేహాలు వస్తున్నాయి. కానీ సాయి పల్లవి మాత్రం ఎంత పెద్ద ఆఫర్ వచ్చినా కూడా అందులో చేసే క్యారెక్టర్ తనకు నచ్చితేనే గ్రీన్ సిగ్నల్ అయితే ఇస్తోంది. అంతే కాకుండా రెమ్యునరేషన్ విషయంలో కూడా అసలు ఏమాత్రం తొందరపడకుండా మంచి కంటెంట్ ఉన్న కథలను సెలెక్ట్ చేసుకోవాలని ఆలోచిస్తుంది.

ఈ క్రమంలోనే చాలా ఆఫర్లను రిజెక్ట్ చేసినట్లు టాక్. ఇక ప్రస్తుతం అయితే సౌత్ ఇండస్ట్రీలో ఆమెకు మరొక బిగ్ ఆఫర్ వచ్చినట్లుగా కొత్త తరహా గాసిప్ వైరల్ గా మారింది. ఆ స్టార్ హీరో మరెవరో కాదు కేజీఎఫ్ తో ప్రకంపనలు సృష్టించిన యష్ అనే తెలుస్తోంది. అతని 19వ సినిమా విషయంలో చాలా టైం అయితే తీసుకున్నాడు. లేడీ డైరెక్టర్ తో గీతు మోహన్ దాస్ వర్క్ చేయబోతున్న ఆ ప్రాజెక్టుపై డిసెంబర్ 8వ తేదీన అధికారికంగా అప్డేట్ ఇవ్వబోతున్నారు. ఆ సినిమాపై ఇటీవల యష్ కూడా ఒక అప్డేట్ అయితే ఇచ్చాడు. సోషల్ మీడియాలో కూడా లోడింగ్ అంటూ హింట్ ఇవ్వడంతో త్వరలోనే ఆ సినిమా మొదలు కాబోతోంది అని అందరికీ క్లారిటీ వచ్చేసింది. ఇక ఈ సినిమాలో సాయి పల్లవి యష్ కు జోడిగా కనిపించబోతున్నట్లుగా కొత్త తరహా వార్తలు వస్తున్నాయి. మరి ఇది ఎంతవరకు నిజమో తెలియదు కానీ నిజంగా సాయి పల్లవికి ఈ అవకాశం వస్తే ఆమె రేంజ్ మరో లెవల్ కు పెరిగినట్టే. ఇక సినిమా సక్సెస్ అయితే అమ్మడికే అంతకుమించి అనే అవకాశాలు ఉంటాయి. ఇక నిజంగా సాయి పల్లవి ఇందులో నటిస్తుందో లేదో తెలియాలి అంటే మరో రెండు రోజులు ఆగాల్సిందే.

# పూజాహెగ్డే బ్యాక్ టూ పెవిలియన్ తప్పడం లేదా?



అమ్మడు మళ్లీ బ్యాక్ టూ పెవిలియన్ అన్నట్లుగా టాలీవుడ్ లో షురూ చేస్తున్నట్లు తెలుస్తోంది. ముంబై బ్యూటీ పూజాహెగ్డే ఒక్కసారిగా టాలీవుడ్ కి దూరమైన సంగతి తెలిసిందే. బాలీవుడ్ లో బిజీ అయ్యే ప్రయత్నాల్లో భాగంగా అమ్మడు వచ్చిన అవకాశాలు సైతం వదులుకుంది. 'గుంటూరు కారం'లో మెయిన్ లీడ్ కి ఎంపికైనా తిరస్కరించి బాలీవుడ్ కి వెళ్లిపోయిందంటే? అక్కడ రాణించాలి అన్న కసి ఏ రేంజ్ లో ఉందో అర్ధమైంది. కానీ ఇది నిన్నటి మాట. నేడు సన్నివేశం అందుకు భిన్నంగా కనిపిస్తుంది. అమ్మడు మళ్లీ బ్యాక్ టూ పెవిలియన్ అన్నట్లుగా టాలీవుడ్ లో షురూ చేస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే సొగసరి మళ్లీ తెలుగు సినిమాలతో బిజీ అయ్యే ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. కొన్ని రోజులుగా హైదరాబాద్ లోనే తిష్ట వేసి కథలు వింటుందిట. వాటిలో కొన్నింటిని ఫైనల్ చేసినట్లు చెబుతు న్నారు. రెండు సినిమాలు రెడీ సమాచారం. అందులో ఒకటి నాని సరసన అని తెలిసింది. నాని హీరోగా తమిళ దర్శకుడు శిబి చక్రవర్తి ఓసినిమా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే.

అందులో హీరోయిన్ గా పూజా హెగ్డేని ఎంపిక చేసినట్లు సమాచారం. అలాగే మెగా మేనల్లుడు సాయితేజ్ ప్రాజెక్ట్ లోనూ ఛాన్స్ పూజాకే ఇస్తున్నట్లు వినిపిస్తోంది. మరోవైపు మలయాళం హీరో దుల్కార్ సల్మాన్ కొత్త సినిమాలోనూ బుట్టబొమ్మకే ఛాన్స్ ఇచ్చినట్లు గుస గుస వినిపిస్తుంది. వీటి వివరాలు అతి త్వరలోనే పూజ ప్రకటించనుందని సమాచారం. పూజాహెగ్డేకి టాలీవుడ్ కి తిరిగి రాగానే ఇలా అవకాశాలు రాకపోవడానికి ఓకారణం ఉందండోయ్. అమ్మడు ఫెయిలై బాలీవుడ్‌కి వెళ్లలేదు. సక్సస్ ల్లో ఉండగానే కొన్ని ప్రత్యేక కారణాలతో బాలీవుడ్ కి వెళ్లింది. కానీ అక్కడ పరిస్థితులు పూజాకి అనుకూలంగా కనిపించలేనట్లుంది. 'కిసీకా భాయ్ కిసీకా జాన్'..'సిర్కస్' లాంటి సినిమాలు భారీ అంచనాల మధ్య రిలీజ్ అయినా వైఫల్యాలు తప్పలేదు. ఆ తర్వాత కొత్త అవకాశాలు రాలేదు. దీంతో లాభం లేదనుకున్న పూజా మళ్లీ టాలీవుడ్ వైపు చూస్తున్నట్లు తెలుస్తోంది.

# ఎన్నికల రిజల్ట్.. నాని బ్లాక్ బస్టర్ రియాక్షన్ హీరోయిన్



పూర్తిస్థాయిలో సపోర్ట్ చేయకపోయినప్పటికీ నాని అయితే సోలోగానే ఈ సినిమాకు బజ్ క్రియేట్ చేసే ప్రయత్నం అయితే చేస్తున్నాడు. దసరా సినిమాతో బాక్సాఫీస్ వద్ద మొదటిసారి 100 కోట్ల మార్కెట్ను చూసిన నేచరల్ స్టార్ నాని ఆ తర్వాత సినిమాను కూడా అదే రేంజ్ లో తెరపైకి తీసుకువస్తాడు అని అందరూ అనుకున్నారు. కానీ ఈసారి భిన్నంగా క్యూట్ ఫ్యామిలీ లవ్ స్టోరీ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇక సినిమాకు అన్ని రకాలుగా ప్రమోషన్స్ హై క్రియేట్ చేసేందుకు ప్రమోషన్స్ అయితే గట్టిగానే చేస్తున్నాడు. హీరోయిన్ పూర్తిస్థాయిలో సపోర్ట్ చేయకపోయినప్పటికీ నాని అయితే సోలోగానే ఈ సినిమాకు బజ్ క్రియేట్ చేసే ప్రయత్నం అయితే చేస్తున్నాడు. ఇక సోషల్ మీడియాలో కూడా ఫాలోవర్స్ అడిగిన ప్రశ్నలకు సైతం సమాధానం చెబుతూ వెళుతూ ఉన్నాడు. నాని కాంట్రవర్సీ లపై సున్నితంగా స్పందించే ప్రయత్నం అయితే చేస్తూ ఉంటాడు.

వీలైనంతవరకు ఎవరిని నొప్పించకుండా సమాధానం ఇస్తాడు. అంతేకానీ ఆ సమాధానాలను పట్టించుకోకుండా మాత్రం ఉండడు. ఇక రీసెంట్గా జరిగిన తెలంగాణ ఎన్నికల ఫలితాలపై టాలీవుడ్ ఇండస్ట్రీలోని ప్రముఖులు ఎవరు కూడా పెద్దగా రియాక్ట్ కాలేదు. ఇక స్టార్ హీరోలు సైతం కాస్త మౌనంగానే ఉన్నారు. కానీ నాని మాత్రం తెలివిగా సమాధానం ఇచ్చాడు. తెలంగాణ ఎన్నికల ఫలితాలపై మీ అభిప్రాయం ఏమిటి అని అడగగానే నాని ఈ విధంగా రియాక్ట్ అయ్యాడు. '10 ఏళ్ళు బ్లాక్ బస్టర్ సినిమా చూశాం.. థియేటర్ లో సినిమా మారింది. ఇది కూడా బ్లాక్ బస్టర్ అవ్వాలని కోరుకుందాం..' అంటూ తనదైన సినిమా స్టైల్ లో అయితే వివరణ ఇచ్చాడు. ఒక విధంగా ఇలాంటి ప్రశ్నకు ఏ విధంగా సమాధానం చెబుతాడా అని అందరూ ఎంతో ఆసక్తిగా ఉన్న సమయంలో నాని మాత్రం ఎవరిని హర్ట్ చేయకుండా చాలా క్లియర్ గా పాజిటివ్ గా రియాక్ట్ అయ్యాడు. ఒకరిని మరి ఎక్కువగా పొగడలేదు.. అలాగని మరొకరిని తక్కువ చేసి మాట్లాడలేదు. చాలా పద్ధతిగా ప్రశ్నను దాటవేయకుండా దానికి సరైన సమాధానం తెలియజేశాడు. దీంతో నాని సమాధానానికి కూడా నెటిజన్లు చాలా పాజిటివ్గా రియాక్ట్ అవుతున్నారు ఇక హాయ్ నాన్న సినిమా డిసెంబర్ 7వ తేదీన విడుదల కాబోతోంది. మరి ఈ సినిమాతో నాని ఎలాంటి రిజల్ట్ అందుకుంటాడో చూడాలి.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL / 2023/ 85376 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.